NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

APTEL/2009/31957 తెలుగు దినపత్రిక

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, శనివారం 21-09-2024 సంపుటి : 15 సంచిక : 88, పేజీలు 12 వెల : 4/-



3 లో..

## రాష్ట్రంలో యాక్సిస్ బ్యాంక్ ఆరు కొత్త శాఖల ఏర్పాటు




3 లో..

## సుప్రీంలో టెల్కోలకు ఎదురుదెబ్బ



# సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించిన రేవంత్

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

సింగరేణి బొగ్గు గనుల్లో పనిచేస్తున్న కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి భారీ బోనస్ ప్రకటించారు.. ప్రతి కార్మికుడికి లక్షా 90 వేల రూపాయలు బోనస్ ఇస్తున్నామని, అంటే గతేడాది కంటే 20 వేలు అధికంగా అందిస్తున్నామని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి భట్టితో కలసి నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, కార్మికులకు దసరా బోనస్‌ను ముందుగానే ప్రకటిస్తున్నామని వెల్లడించారు.

తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికుల పోరాట పటిమ అందరికీ స్ఫూర్తి అని, రాష్ట్ర సాధనలో వారిది కీలక పాత్ర అని కొనియాడారు. అలాంటి కార్మికుల గొప్పతనాన్ని తమ ప్రభుత్వం గౌరవిస్తుందని అన్నారు. ఈ ఏడాది ఇచ్చే బోనస్ కోసం ప్రభుత్వం రూ.796 కోట్లను వెచ్చిస్తోందని తెలిపారు. అంతేకాకుండా ఇకపై సింగరేణి లాభాల్లో కార్మికులకు కూడా వాటా ఇస్తామని, కనీసం 33 శాతం లాభాలు వారికి పంచుతామని వెల్లడించారు.



## ట్రయల్ కోర్టులో రేవంత్ కేసు విచారణ

- ఓటుకు నోటు కేసు కోర్టు బదిలీకి సుప్రీం నో
- జగదీష్ రెడ్డి పిటిషన్‌ను తొసిపుచ్చిన ధర్మాసనం
- కేసు పురోగతి రేవంత్‌కు చెప్పవద్దన్న కోర్టు

వార్త 2లో

# అత్యంత అవినీతి పార్టీ కాంగ్రెస్..

## తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ నడిపిస్తున్నారు: మోదీ

కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు ప్రధాని మోదీ. తెలంగాణ రైతుల్ని కాంగ్రెస్ మోసం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. తెలంగాణలో ఎన్నికల సమయంలో రైతుల రుణం మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ పెద్ద పెద్ద వాగ్దానాలు చేసిందని, కానీ రాష్ట్రంలో పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత రైతుల్ని పట్టించుకోలేదని మోదీ తెలిపారు. తెలంగాణ రైతులు ఇప్పుడు రుణమాఫీ కోసం పడిగాపులు కాస్తున్నారన్నారు. తెలంగాణ రైతుల్ని



పట్టించుకునేవారే లేరని ఆయన అన్నారు.అత్యంత అవినీతికర పార్టీ కాంగ్రెస్ అని మోదీ సీరియస్ అయ్యారు.

వార్త 2లో



## లడ్డూ తయారీపై సమగ్ర నివేదిక ఇవ్వండి

- టిటిడి ఈవోకి చంద్రబాబు ఆదేశం
- తిరుమల పవిత్రతను కాపాడుతాం
- ఈ కుంభకోణంలో పెద్దలున్నా జైలుకే

అమరావతి: నీలగిరి వార్త ప్రతినిధి

లడ్డూ తయారీలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలపై ఈ రోజు సాయంత్రంలోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని టిటిడి ఈవోను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. శ్రీవారి లడ్డూ తయారీలో అపవిత్ర పదార్థాలు వినియోగించిన అంశంపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా ఉంది. అత్యంత పవిత్రమైన తిరుమలలో జరిగిన ఈ అపచారంపై ప్రపంచ వ్యాప్తంగా వెల్లువెత్తుతున్న ఆందోళనలు, భక్తుల ఆవేదనల నేపథ్యంలో . గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో నాణ్యతా లోపాలు, అపవిత్ర పదార్థాల వాడకంపై చంద్రబాబు సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, కొలుసు పార్థ సారధితో పాటు ఉన్నతాధికారులతో తిరుమల అంశంపై సీఎం సమీక్షించారు. తిరుమల పవిత్రత కాపాడే విషయంలో ఆగమ, వైదిక, ధార్మిక పరిషత్లతో చర్చించి చర్యలు తీసుకుంటామని సీఎం ప్రకటించారు. భక్తుల విశ్వాసాలు, ఆలయ సాంప్రదాయాలను కాపాడతామని చంద్రబాబు అన్నారు. ఈ తిరుమల పవిత్ర ను కాపాడే విషయంలో రాజీ పడబోమని తేల్చి చెప్పారు..



## జానీ మాస్టర్‌కు 14 రోజుల రిమాండ్

- ఉప్పరపల్లి కోర్టులో హాజరుపరిచిన పోలీసులు
- కేసులో ఇరికించారన్న జానీ మాస్టర్
- వారందరిపై తగిన బుద్ధి చెబుతానంటూ శపథం

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌ను శుక్రవారం నార్సింగి పోలీసులు ఉప్పరపల్లి కోర్టులో హాజరుపరిచారు. కేసు విచారించిన న్యాయమూర్తి 14 రోజులు జానీ మాస్టర్ కు విధించారు.. దీంతో అతడిని చంచల్ గూడ జైలుకు తరలించారు. కాగా, కోర్టుకు హాజరుపరిచిన సమయంలో జానీ మాస్టర్ మీడియాతో మాట్లాడుతూ, కావాలనే కుట్రపూరితంగా తనను ఇరికించారని ఆరోపించారు. . కడిగిన ముత్యంలా నిజాయితీగా బయటకు వస్తానని ధీమా వ్యక్తం చేశారు. తనను టార్గెట్ చేసి.. ఇబ్బందులకు గురిచేసిన ఎవరినీ వదలిపెట్టబోనని.. అందరికీ వడ్డీతో సహా చెల్లిస్తా అని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. కాగా, అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌పై అత్యాచారం కేసులో నిందితుడిగా ఉన్న జానీ మాస్టర్‌ను గోవాలో అరెస్ట్ చేసిన నార్సింగి పోలీసులు ఇవాళ తెల్లవారుజామున నాలుగు గంటలకు హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. నగరంలోని రహస్య ప్రదేశంలో అతడిని విచారించిన అనంతరం ఉప్పరపల్లి కోర్టుల్లో ఆయన్ను హాజరుపరిచారు.

## కాళేశ్వరం కొట్టుకపోతే మల్లన్నసాగర్‌కు 21 టీఎంసీల నీళ్లు ఎట్లొచ్చినయ్..? : హరీశ్‌రావు

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

కాళేశ్వరం డిజైనింగ్ సరిగా లేదని, అందుకే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలపై బీఆర్ఎస్ పార్టీ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసారి మండిపడ్డారు. నిండుకుండలా ఉన్న మల్లన్న సాగర్‌ను చూస్తుంటే తనకు కడుపు నిండిన అనుభూతి కలుగుతున్నదని ఆయన అన్నారు. మల్లన్న సాగర్ నిండుగా ఒక సముద్రంలా కనబడుతున్నదని ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. కాళేశ్వరం కొట్టుకపోయిందని అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నిజంగా కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుకపోతే మల్లన్న సాగర్‌లోకి 21 టీఎంసీల నీళ్లు ఎట్ల వచ్చినయని ఆయన ప్రశ్నించారు.





వార్త 2లో

## మోసపు హామీలన్నీ బయటపడుతున్నయ్?

కౌలు రైతులకు భరోసా లేదట

ఇప్పుడు సాయం చేయలేమని చేతులెత్తేశారు

వానాకాలం సాగుకు పెట్టుబడి సాయం ఎగ్గొట్టారు

## గ్రామీణ ప్రాంతాలకు వ్యాపారాలు విస్తరించాలి



మహిళా పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వ ప్రోత్సాహం

మహిళలు సమాజ సృష్టికర్తలన్న మంత్రి సీతక్క

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ఆదుకుంటాం

వార్త 2లో

# ట్రయల్ కోర్టులో రేవంత్ కేసు విచారణ

### ఓటుకు నోటు కేసు కోర్టు బదిలీకి సుప్రీం నో

### జగదీష్ రెడ్డి పిటిషన్ ను తొసిపుచ్చిన ధర్మాసనం

### కేసు పురోగతి రేవంత్ కు చెప్పవద్దన్న కోర్టు

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

ఓటుకు నోటు కేసును మధ్యప్రదేశ్ రాష్ట్రానికి బదిలీ చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీం కోర్టు తొసిపుచ్చింది.. ప్రస్తుతం జరుగుతున్న కోర్టులోనే విచార ణ కొనసాగించాలని ఆదేశించింది .. కాగా, జగదీష్ పిటిషన్ పై నేడు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. కేసులో రేవంత్‌రెడ్డి విచారణను ప్రభావితం చేస్తారనే విషయం అపోహ మాత్రమేనని అభిప్రాయ పడింది. ఈ విషయంలో ఊహాజనిత జగదీష్‌రెడ్డి పిటిషన్‌ను ఆమోదించలేమని పేర్కొంది. స్పష్టమైన ఆధారాలు లేకుండా పిటిషన్ దాఖలు చేశారని తెలిపింది. కేసును మరో రాష్ట్రానికి బదిలీ చేసేందుకు కోర్టు నిరాకరించింది. దీంతో ఓటు నోటు కేసులో సీఎం రేవంత్‌రెడ్డి ఊరట లభించినట్లైంది

#### సిఎం, హోం మంత్రికి కేసు వివరాలు చెప్పకండి..

అదేవిధంగా దర్యాప్తు విషయంలో సీఎం , హోంమంత్రి కి ఏసీబీ డీజీ రిపోర్టు చేయనక్కర్లేదని ధర్మాసనం పేర్కొంది. విచారణలో రేవంత్ జోక్యం చేసుకోవద్దని, ఒకవేళ జోక్యం చేసుకుంటే పిటిషనర్ సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చని కోర్టు పేర్కొంది. ట్రయల్ కోర్టు కూడా పారదర్శకంగా కేసు విచారణను పాదర్శకంగా చేపట్టాలని తెలిపింది.

#### రేవంత్ క్షమాపణలు ఓకే

ఇటీవల కవిత బెయిల్‌కు వచ్చిన సందర్భంగా రేవంత్ చేసిన వ్యాఖ్యాలను సుప్రీం కోర్టు తప్పు పట్టింది. తమ తీర్పులపై అభిప్రాయం చెప్పే హక్కు అందరికీ ఉందని అన్నారు. ప్రజా జీవితం లో ఉన్నవారు ఆచితూచి మాట్లాడాలని సూచించారు. కాగా, సుప్రీం వ్యాఖ్యల నేపథ్యం లో రేవ ంత్ సుప్రీం కోర్టుకు క్షమాపణ లు చెప్పారు.. ఈ సారీని అంగీకరిస్తున్నామని, ఇకపై న్యాయ స్థానాల తీర్పులు పైనా, న్యాయ స్థానాలపైనా ఎటువంటి వ్యాఖ్యలు చేయవద్దని కోరింది..

# మోసపు హామీలన్నీ బయటపడుతున్నయ్?

### కౌలు రైతులకు భరోసా లేదట

### ఇప్పుడు సాయం చేయలేమని చేతులెత్తేశారు

### వానాకాలం సాగుకు పెట్టుబడి సాయం ఎగ్గొట్టారు

### 420 హామీల్లో ఒక్కోదానికి పాతరేస్తున్నారు

### సీఎం రేవంత్ మూల్యం చెల్లించుకోక తప్పదు

### రైతులకు వెన్నుపోటు పొడవడంపై కేటీఆర్ ఆగ్రహం?

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

రైతులకు, కౌలురైతులకు ఇద్దరికీ రైతుభరోసా ఇస్తామంటూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ వట్టిదేనని తేలిపోయింది. ఇద్దరికీ ఇవ్వడం కుదరదని, ఎవరో ఒకరికి మాత్రమే రైతుభరోసా ఇస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఓడ దాటేదాక ఓడ మల్లన్న, ఓడ దాటకా బోడి మల్లన్న అన్నట్టుంది కాంగ్రెస్ పాలనా అని తీవ్రంగా విమర్శించారు. అరచేతిలో బెల్లం పెట్టి మోచేతిని నాకిస్తున్నారు ఇప్పుడు. రైతు భరోసా, రుణమాఫీపై ఎన్నికల వేళ బీరాలు పలికి రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు నేల చూపులు చూస్తున్నాడని కేటీఆర్ ధ్వజమెత్తారు.

#### మంత్రి తుమ్మల వ్యాఖ్యలతో అయోమయం..

తాజాగా రైతు భరోసాపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఢిల్లీ వేదికగా చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రైతన్నలను అయోమయానికి గురిచేస్తున్నాయని కేటీఆర్ అన్నారు. "కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వలేమని తుమ్మల చెప్పారు. కౌలు రైతులను నమ్మించి తడి గుడ్డతో గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం. మొన్న రుణమాఫీ పేరిట మోసం చేశారు. నిన్న వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టారు. నేడు కౌలు రైతుకు భరోసా ఇవ్వలేమని చేతులెత్తేస్తారా?".. అంటూ కాంగ్రెస్ సర్కార్‌ను కేటీఆర్ కడిగి పారేశారు.

#### వారిని అస్సలు వదిలిపెట్టరు..

కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పిందేంటి? చేస్తున్నదేంటి? 420 హామీల్లో ఒక్కో వాగ్దానాన్ని సీఎం పాతరేస్తున్నారు? చేతకానప్పుడు హామీలు ఇవ్వడమెందుకు? అధికారంలోకి రాగానే మాట తప్పడమెందుకు? ఇది ముమ్మాటికీ మోసం.. నయవంచన.. తెలంగాణ రైతులు దేన్నైనా క్షమిస్తారు కానీ.. నమ్మించి ద్రోహం చేస్తే ఎట్టిపరిస్థితుల్లో క్షమించరు. గద్దెనెక్కాక గొంతు కోసిన వారిని అస్సలు వదిలిపెట్టరు. ఈ వెన్నుపోటుకు ముఖ్యమంత్రి మూల్యం చెల్లించుకోక తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు.

# గ్రామీణ ప్రాంతాలకు వ్యాపారాలు విస్తరించాలి

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

మహిళలు సమాజ సృష్టికర్తలు అని, వారిని చిన్నచూపు చూసే పరిస్థితి ఇంకా ఉండడం వల్లే వెనుకబడి ఉన్నారని మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మాదాపూర్ లోని టెక్ మహీంద్రా క్యాంపస్ లో సీ2 ఇండియన్ వుమెన్ నెట్‌వర్క్ తెలంగాణ 10వ వార్షిక లీడర్‌షిప్ సదస్సును సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో రంగాల్లో మహిళలు రాణిస్తున్నా పురుషులే గొప్ప అనే భావన ఉందని, అయితే మహిళలు తక్కువ అనే ఆలోచన నుండి బయటపడాలని చెప్పారు. తాను కష్టాన్ని నమ్ముకుని పనిచేసానని, అందుకే మూడు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రి స్థాయి వరకూ వచ్చానని అన్నారు.

#### ప్రశ్నించడం అలవర్చుకోవాలి

ఏదైనా సమస్య వచ్చినప్పుడు ప్రశ్నించడం అలవర్చుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. పని చేసే చోట మహిళలకు భద్రత లేకపోతే ఇంకెక్కడ భద్రత ఉంటుందని ప్రశ్నించారు. ఏమైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే ప్రశ్నించడం నేర్చుకోవాలని తెలిపారు. మీకు ఎదురవుతున్న సవాళ్లను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారం కోసం చట్టాలు చేస్తామని చెప్పారు. పని ప్రాంతాల్లో మహిళల మీద వేధింపులను సహించేది లేదన్నారు.

#### గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలి

వ్యాపారాలు, వ్యాపారవేత్తలు పట్టణాలకే పరిమితం కాకూడదని, గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలని మంత్రి సీతక్క అన్నారు.

# అత్యంత అవినీతి పార్టీ కాంగ్రెస్..

### తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ నడిపిస్తున్నారు: మోదీ

వార్ధా: నీలగిరి వార్త ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు ప్రధాని మోదీ. తెలంగాణ రైతుల్ని కాంగ్రెస్ మోసం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. తెలంగాణలో ఎన్నికల సమయంలో రైతుల రుణం మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ పెద్ద పెద్ద వాగ్ధానాలు చేసిందని, కానీ రాష్ట్రంలో పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత రైతుల్ని పట్టించుకోలేదని మోదీ తెలిపారు. తెలంగాణ రైతులు ఇప్పుడు రుణమాఫీ కోసం పడిగాపులు కాస్తున్నారన్నారు. తెలంగాణ రైతుల్ని పట్టించుకునేవారే లేరని ఆయన అన్నారు. అత్యంత అవినీతికర పార్టీ కాంగ్రెస్ అని మోదీ సీరియస్ అయ్యారు. తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ ఆ పార్టీని నడిపిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ఈ రోజు చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి, మహాత్మా గాంధీ లాంటి వ్యక్తితో లింకున్న పార్టీ కాదు అని అన్నారు. పీఎం విశ్వకర్మ స్కీమ్‌కు ఏడాది పూర్తి అయిన సందర్భంగా మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో ద్వేషమనే దెయ్యం ఎంటరైనట్లు ఆయన తెలిపారు. నేటి కాంగ్రెస్ పార్టీలో దేశభక్తి అనే శ్వాస లేదన్నారు. కాంగ్రెస్ నేతలు యాంటీ ఇండియా ఎజెండాను కొనసాగిస్తున్నారని, రిజర్వేషన్ వ్యవస్థపై అమెరికాలో వ్యాఖ్యలు చేసిన ఆ పార్టీ నేతను స్వంత పార్టీ నాయకులే తప్పుపడుతున్నారని ఆరోపించారు. అవినీతమమైన పార్టీ ఏదైనా ఉందంటే, అది కాంగ్రెస్ పార్టీనే అని, ఆ పార్టీ కుటుంబీకులే .. అత్యంత అవినీతిపరులని మోదీ విమర్శించారు. గణపతి పూజను కూడా కాంగ్రెస్ పార్టీ ద్వేషిస్తుందన్నారు. గణపతి పూజకు వెళ్తే కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. కర్నాటకలో గణపతి బప్పను చెరశాలలో వేశారని, ఓ విగ్రహాన్ని పోలీసు వ్యాన్‌లో పెట్టారని ఆయన పేర్కొన్నారు. గణపతి బప్పకు జరిగిన అవమానంపై మహారాష్ట్ర కాంగ్రెస్ నేతలు మాట్లాడడం లేదని, వాళ్లు తమ నోటిని కట్టేసుకున్నరాన్నారు. మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నా యని, మోసాలు.. అబద్దాలు.. కాంగ్రెస్ పార్టీలో ఉన్నాయని, మహా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాజకీయాలు, అవినీతి కోసం కాంగ్రెస్ పార్టీ రైతుల్ని వాడుకున్నట్లు ఆరోపించారు. రైతుల్ని నాశనం చేసిన కాంగ్రెస్ పార్టీకి మరో ఛాన్సు ఇవ్వకూడదని మోదీ అన్నారు. తెలంగాణలో రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేదన్నారు. ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీల ఎదుగుదలను కాంగ్రెస్ అడ్డుకున్నదని, ఈ కులాలను తొక్కిపెట్టిన కాంగ్రెస్‌ను పారద్రోలాల న్నారు. లబ్ధిదారులు కేవలం కార్మికులే కాకూడదని, వాళ్లు ఔత్సాహిక వ్యాపారవేత్తలు కావాలన్నారు. టెక్స్‌టైల్ మార్కెట్‌ను ప్రపంచ వ్యాప్తం చేయాలన్న దీక్ష తమ ప్రభుత్వంలో ఉన్నట్లు చెప్పారు. భారతీయ సంప్రదాయ నైపుణ్యాన్ని దెబ్బీయాలని బ్రిటీష్ పాలకులు కుట్ర పన్నారని, కానీ మహాత్మా గాంధీ గ్రామీణ సంప్రదాయ స్కిల్స్‌కు ఊతం ఇచ్చారని, కానీ స్వాతంత్ర్యం తర్వాత దేశాన్ని పాలించినవాళ్లు విశ్వకర్మ వర్గీయులను విస్మరించినట్లు ప్రధాని మోదీ ఆరోపించారు. దీంతో ఆ రంగం కుదేలైందన్నారు. విశ్వకర్మ స్కీమ్‌తో గత ఏడాదిలో 20 లక్షల మంది లబ్ధి పొందారని, మరో 8 లక్షల మంది వివిధ స్కిల్స్‌లో శిక్షణ పొందినట్లు చెప్పారు. విశ్వకర్మ యోజన కేవలం ప్రభుత్వ పథకం కాదు అని, వేల సంవత్సరాల నైపుణ్యాన్ని దేశాభివృద్ధికి వాడుకోవాలన్నారు.

# ప్రతి నెల ఒకటో తేదీన 'పేదల సేవలో'

### ప్రజలకు చేరువగా ఉండాలని అధికారులకు సూచన

### ప్రకాశంలో ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం


### గత ప్రభుత్వానికి..మాకు తేడా చూడండి

### జగన్ లాంటి సిఎంను తాను జన్మలో చూడలేదు

### కార్యక్రమంలో సిఎం చంద్రబాబు వెల్లడి

ఒంగోలు,నీలగిరి వార్త ప్రతినిధి

ప్రతి నెల ఒకటో తేదీన 'పేదల సేవలో' కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, అధికారులు పేదల ఇళ్లకు వెళ్లి వారి కష్టాలు తెలుసుకుని సహాయం అందించాలని సూచించారు. 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడు గ్రామంలో సీఎం పర్యటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాలపై స్థానికులతో చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 'గతంలో జగన్ పర్యటనలో పరదాలు కట్టేవారు. డ్వాక్రా సంఘాల మహిళలను లాక్కుని వచ్చేవారు. మహిళలు రాకపోతే పింఛన్, రేషన్ కోత విధించే పరిస్థితి. వైకాపాని భూస్థాపితం చేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారు. అందుకే గతంలో ఎన్నడూ చూడని విధంగా కూటమికి విజయం కట్టబెట్టారు. ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్ నుంచి పింఛన్ అందిస్తున్నాం అని వివరించారు. ఇదిలావుంటే వైఎస్సార్సీపీని భూస్థాపితం చేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తాను చాలామంది ముఖ్యమంత్రులను చూశానని.. కానీ జగన్ లాంటి సీఎంను ఎప్పుడూ చూడలేదని విమర్శించారు. 2019-2024 మధ్య పని చేసిన ముఖ్యమంత్రి లాంటి వ్యక్తిని తాను ఇంతవరకు చూడలేదు.. చూడబోనని అన్నారు. ప్రకాశం జిల్లాలో రచ్చబండ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు.గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వస్తున్నాడంటే దారి వెంట చెట్లు మొత్తం కొట్టేసేవారని, పరదాల మాటున వచ్చేవారని విమర్శించారు. రోడ్డు మొత్తం ట్రాఫిక్ ఆగిపోయేదని చెప్పారు. గతంలో ఎన్నడూ చూడనివిధంగా కూటమికి విజయం కట్టబెట్టారని అన్నారు. జగన్ సభలకు డ్వాక్రా మహిళలను లాక్కుని వచ్చేవారని ఆరోపణలు చేశారు. మహిళలు రాకపోతే పింఛన్, రేషన్ కోత విధించే పరిస్థితి ఉండేదని తెలిపారు. 'మేము, మా మిత్రుడు పవన్ కళ్యాణ్, మోదీ పరిపాలనలో ఎలా ఉందో మీరే చూడొచ్చు. ఈ 100 రోజులు పరిపాలన ఎలా ఉందో తెలుసుకోవాలని మీ దగ్గరకు వచ్చాను. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా మా ప్రభుత్వం 4 వేల పెన్షన్ ఇస్తుంది. ప్రతీ ఒక్క ఇంటికి లాభం కలగాలని ఆలోచన చేశాం. మొదటగా పెన్షన్ ఇచ్చింది దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు' అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. తాను మొదటిసారి సీఎం అయిన తర్వాత 75 రూపాయలకు పెన్షన్ పెంచా. ఇప్పుడిచ్చే పెన్షన్‌ను రూ.4 వేలకు నేనే పెంచా. ఉద్యోగులకు సెలవులు వచ్చినా జీతాలు ఇచ్చాం. ప్రతీ నెలకు ఒకసారి అధికారులు మీ ఇళ్లకు వచ్చి సమస్యలు తెలుసుకునేలా ప్రణాళిక చేశాను. నేను వెళ్లి పరిశీలించి ఇళ్ల వద్ద వారి సమస్యలు తెలుసుకున్నా. ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం వల్ల ఇబ్బంది పడ్డ పఠాన్ కాజావలి కుటుంబానికి ఆదుకుంటాం. గాడి తప్పిన పాలనను గాడిలో పెడతామని మమ్మల్ని గెలిపించారు. అక్టోబర్ నెలంతా గ్రామసభల ద్వారా అర్హులకు పింఛన్లు. పేదల పట్ల ఉదారంగా ఉంటా.. అధికారులు తప్పులు చేస్తే వదిలిపెట్టను. జగన్ శిష్యులు కొందరికి ప్రభుత్వం అంటే లెక్కలేనితనం ఉంది. ఎదురుదాడి చేస్తే భయపడతారనుకుంటున్నారు. ఎదురుదాడి చేస్తే భయపడను.. తాటతీస్తాఅని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు.









# శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి

### ఘటనపై కేంద్ర ప్రభుత్వం ఆరా

### నివేదిక ఇవ్వాని కోరని జెపి నడ్డా

న్యూఢిల్లీ, నీలగిరి వార్త ప్రతినిధి

తిరుమల శ్రీవారి మహా ప్రసాదం లడ్డూ తయారీకి వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వులు కలిపినట్లు వచ్చిన ఆరోపణలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. తాజాగా కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా దీనిపై స్పందించారు. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర నివేదికను ఇవ్వాలని ఆయన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. దిల్లీలో జరిగిన కార్యక్రమంలో నడ్డా మాట్లాడుతూ నేను సీఎం చంద్రబాబుతో మాట్లాడాను. వారి వద్ద ఉన్న సమాచారాన్ని పంపించమని చెప్పాను. కేంద్రం ఈ విషయంలో రాష్ట్రానికి పూర్తిగా సహకరిస్తుంది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకొంటాం. ఇప్పటికి నివేదికే కోరాం అని తెలిపారు. తిరుమల ప్రసాదంలో కల్తీపై మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా స్పందించారు. ఇది ఏమాత్రం క్షమించరాని నేరమని ఆయన అభివర్ణించారు. అదే సమయంలో ఈ వ్యవహారంలో మత కోణం ఉంటుందనే అనుమానం వ్యక్తం చేశారు. బోర్డులో అన్యమతస్తుల కారణంగానే కల్తీ నెయ్యి సరఫరా అయిందన్నారు. తిరుమల ప్రసాదంలో కల్తీపై భాజపా సీనియర్ నేత ముక్తార్ అబ్బాస్ నఖ్వీ స్పందించారు. ఇది ప్రజల విశ్వాసంపై నేరుగా జరిగిన దాడి. వారి నమ్మకాన్ని వమ్ముచేయడమే. పక్కా ప్రణాళికతో జరిగిన కుట్ర ఇది. కేవలం వ్యాపార ప్రయోజనాల కోసం కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారు. దీనికి కారకులను కఠినంగా శిక్షించాలి. ఇది ఏమాత్రం క్షమించరాని నేరం అని వ్యాఖ్యానించారు. 'వైకాపా ప్రభుత్వంలో హయాంలో అపవిత్రంగా లడ్డూలు తయారు చేశారు. వాటిల్లో వినియోగించిన ముడిసరకులు నాణ్యమైనవి వాడకపోవడం ఒక ఎత్తు.. అపవిత్రమైనవి వాడటం మరో ఎత్తు. తితిదే పరీక్షలు చేయించగా ఈ విషయం నిర్ధారణయింది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం స్పష్టం చేశారు. తిరుమలలో ఇప్పటికే ఈ విషయంలో మార్పులు చేశామన్నారు. లడ్డూ తయారీలో నాణ్యమైన నెయ్యి వాడుతున్నామని.. దీంతో లడ్డూ నాణ్యత మెరుగుపడిందని చెప్పారు. దీన్ని మరింత మెరుగుపరుస్తామని, తిరుపతిని ప్రక్షాళన చేస్తామని స్పష్టం చేశారు.

NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# 'ఉక్కు' ఉసురు తీస్తారా?



విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలోని బ్లాస్ట్ ఫర్నేస్-3 ను గురువారంనాడు మూసివేయడం 'ఉక్కు' ఊపిరి తీసే కుట్రగా స్పష్టమవుతోంది. గడచిన మార్చి నెలలోనే బ్లాస్ట్ ఫర్నేస్-1ను మూసివేసిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కోకింగ్ కోల్ కొరతగా ఉందనీ, వర్కింగ్ క్యాపిటల్ సమస్య ఉందన్న సాకుతో మరో ఫర్నేస్ మూసేయడం కుట్ర పూరితమే! కేవలం ఒక్క ఫర్నేస్ మాత్రమే ప్రస్తుతం పని చేస్తోంది. అది కూడా ఎన్ని రోజులు నడుస్తుందో చెప్పలేని పరిస్థితి. ప్రస్తుతం ఉన్న కోకింగ్ కోల్ నిల్వలు ఐదారు రోజులకు మాత్రమే సరిపోతాయనీ, కొత్తగా సరుకు రానట్లయితే ఆ ఫర్నేస్ కూడా మూసేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని కార్మికులు బెంగటిల్లుతున్నారు. విశాఖ స్టీల్ ప్లాంటు 1982లో ఉత్పత్తి ప్రారంభించిన తరువాత ఎన్నడూ ఇలాంటి దుస్థితి తలెత్తలేదు. ప్రతి రోజూ మూడు ఫర్నేస్‌ల నుండి 20 వేల టన్నుల లిక్విడ్ స్టీల్ ఉత్పత్తికి 14 వేల టన్నుల కోకింగ్ కోల్ అవసరమనీ, సాధారణంగా 45 రోజులకు సరిపడా అంటే సుమారు 6.3 లక్షల టన్నులు నిల్వ చేసుకోవాలనీ అధికారులంటున్నారు. అలాంటిది ప్రస్తుతం 20 వేల టన్నుల కోకింగ్ కోల్ ఉన్నందున ఒక్కొక్కటిగా ఫర్నేస్‌లను మూసివేస్తున్నారు. మరోవైపున అదానీ యాజమాన్యంలోని గంగవరం పోర్టు కూడా స్టీల్ ప్లాంట్ ఎగుమతి దిగుమతుల్లో కిరికిరి పెట్టి మరిన్ని ఇబ్బందులకు కారణమవుతోంది. ఇటీవల రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు మాత్రమే చాలా పరిమితమైన పరిమాణంలో ముడి సరుకును రవాణా చేసింది.విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ప్రభుత్వ వాటాలు అమ్మేసి ప్రైవేటుకు అప్పగిస్తామని కేంద్ర ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణ శాఖ (దీపమ్) కార్యదర్శి ప్రకటన వెలువడినప్పటి నుండి గడచిన మూడున్నరేళ్లకు పైగా ఉక్కు కార్మికులు నిలకడగా పోరాటం చేస్తున్నారు.

విశాఖ, ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలతోబాటు యావత్ రాష్ట్రంలోనూ వివిధ రూపాల్లో ఆందోళనలు జరిగాయి. సరిగ్గా రెండు నెలల క్రితం విశాఖ విచ్చేసిన కేంద్ర ఉక్కు శాఖామాత్యులు హెచ్‌డి కుమారస్వామి ప్లాంటు ప్రైవేటీకరణ జరగబోదని ఒకవైపున అంటూనే ప్రధాని అనుమతి లేనిదే ఆ మాట చెప్పే పూర్తి అధికారం తనకు లేదంటూ అశ్వత్థామ హత: కుంజర: అన్న రీతిలో మాట్లాడి వెళ్లారు. ఈ రెండు నెలల్లో ప్లాంటు పురోభివృద్ధికి చర్యలు లేవు సరికదా ఉద్యోగులు, కార్మికుల జీతాలు చెల్లింపునకు కూడా ఇబ్బందులు పెడుతున్నారు. ఉత్పత్తిని కునారిల్లజేస్తున్నారు. ఉక్కు ప్రైవేటీకరణ ప్రతిపాదనకు నిరసనగా ఈ నెల పదో తేదీన రాష్ట్ర వ్యాపిత ధర్నాల్లో కార్మిక వర్గానికి తోడుగా రైతులు, వ్యవసాయ కార్మికులు కూడా పాల్గొన్నారు. ఇలా విశాఖతోపాటు రాష్ట్రంలోనూ ఆందోళనలు సాగుతున్న నేపథ్యంలో ప్లాంటు ప్రైవేటీకరణకు పాలకులు సాహసించలేక ముడి సరుకు చాలదనీ, వర్కింగ్ క్యాపిటల్ లేదనీ సాకులు చెప్పి ఉక్కు కర్మాగారం ఉసురు తియ్యాలని చూస్తున్నారు. అలా అయితే ప్రైవేటుకు ఇవ్వడం తేలికవుతుందని కార్పొరేట్- మతతత్వ కూటమి సర్కారు ఎత్తుగడలా ఉంది.

# రాష్ట్రంలో యాక్సిస్ బ్యాంక్ ఆరు కొత్త శాఖల ఏర్పాటు



**గుంటూరు :**

ప్రయివేటు రంగంలోని యాక్సిస్ బ్యాంక్ ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఆరు శాఖలను ప్రారంభిస్తున్నట్లు తెలిపింది. గుంటూరులోని అమరావతి రోడ్డులో తమ 194 శాఖను ఆ బ్యాంక్ బ్రాంచ్ ఆపరేషనల్ హెడ్ షేఖ్ రసూల్ సమక్షంలో చలపతి గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ఛైర్మన్ వీరాంజనేయులు ప్రారంభించారు. దీంతో రాష్ట్రంలో 194 శాఖలకు విస్తరించినట్లు తెలిపింది. ఈ వ్యూహాత్మక విస్తరణ ద్వారా వినియోగదారులకు విస్తృత శ్రేణీ బ్యాంకింగ్ సేవలను అందించనున్నట్లు పేర్కొంది. మిగితా శాఖలను రావులపాలెంలో డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, తిరుపతి జిల్లా వెంకటగిరి, వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందుల, అనంతపురం జిల్లా రాంనగర్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది.

# ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ ప్రీమియర్ మెటల్ క్రెడిట్ కార్డ్ ఆవిష్కరణ

**న్యూఢిల్లీ :**

వినూత్న ఫైనాన్సీయల్ సొల్యూషన్స్ సంస్థ ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ సరికొత్తగా ప్రీమియర్ మెటల్ క్రెడిట్ కార్డ్ 'అశ్వ'ను ఆవిష్కరించింది. అత్యుత్తమ లోహంతో రూపొందించబడిన అశ్వ కార్డు అధునాతనతను మిళితం చేస్తుందని పేర్కొంది. ఈ కార్డు తక్కువ ఫారెక్స్ ఛార్జీలు, విమానాశ్రయ లాంజ్‌లకు కాంప్లిమెంటరీ యాక్సెస్ వంటి విలాసవంతమైన ప్రయాణ ప్రయోజనాలను కలిగి ఉందని తెలిపింది. ప్లాస్టిక్ కార్డ్‌ల కంటే మెటల్ వేరియంట్ క్రెడిట్ కార్డ్‌లపై వినియోగదారులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారని ఆ బ్యాంక్ ఇండియా కంట్రీ మేనేజర్ సుజరు రైనా పేర్కొన్నారు.




# చైనాకు తగ్గిన భారత ఎగుమతులు




**న్యూఢిల్లీ :**

చైనాకు భారత ఎగుమతుల్లో తగ్గుదల చోటు చేసుకోగా.. ఆదేశం నుంచి భారత్‌కు మాత్రం దిగుమతులు భారీగా పెరిగాయి. ప్రస్తుత ఏడాది ఆగస్టులో చైనాకు భారత ఎగుమతులు 22.44 శాతం పతనమై ఒక్క బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. అదే చైనా నుంచి దిగుమతులు 15.5 శాతం ఎగిసి 10.8 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. దీంతో చైనాతో భారత వాణిజ్య లోటు భారీగా పెరిగినట్లయ్యింది. గడిచిన ఆగస్టులో ప్రపంచ దేశాలకు భారత ఎగుమతులు 9.32 శాతం పతనమై 34.71 బిలియన్ డాలర్లకు క్షీణించాయి. కాగా.. సరుకుల దిగుమతులు మాత్రం 3.3 శాతం పెరిగి 64.36 బిలియన్ డాలర్లకు ఎగిశాయి.

# విశాఖ మార్కెట్లో మహేంద్ర థార్ రోక్స్ విడుదల

**ఎంవిపి కాలనీ :**

ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ మహేంద్ర వారి నూతన వాహనం థార్ రోక్స్ ఆవిష్కరణ బీచ్ రోడ్ లోని పార్క్ హెూటల్ లో బుధవారం సాయంత్రం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుందరం మాస్టర్ ఫేమ్ డైరెక్టర్ సంతోష్ కళ్యాణ్ వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దూర ప్రాంత ప్రయాణాలకు కుటుంబ సమేతంగా పెళ్ళేందుకు ఈ వాహనం అనువుగా ఉంటుందని విభాగంలో ఈ వాహనం అత్యంత ఆకర్షణీయంగా ఉందని అన్నారు. అనంతరం మహేంద్ర ఏరియా సేల్స్ మేనేజర్ అంకిత్ మిశ్రా మాట్లాడుతూ మహేంద్ర థార్ విభాగంలో ఇప్పటివరకు 1.6 లక్షల వాహనాలు అమ్మడం జరిగిందని. ఈ నూతన వాహనం ఐదు డోర్లు కలిగి మొట్టమొదటిసారిగా సన్ రూఫ్ కలిగిందని ఆయన తెలిపారు అంతేకాకుండా 2184 సీసీ డీజిల్ ఇంజన్ కలిగి , అత్యధికంగా 155 కిలోమీటర్ల స్పీడును అందిస్తుందని దీని యొక్క మైలేజీ 12.4 %-% 15.2 కిలోమీటర్ల మధ్య వస్తుందని తెలిపారు అంతేకాకుండా భద్రత ప్రమాణాల రిత్యా 3. సీట్ బెల్ట్, డ్రైవర్ సీట్ అడ్జస్టబుల్ సిస్టం, 360 డిగ్రీ కెమెరా, డిజిటల్ కలర్ టి ఎఫ్ టి స్క్రీన్ కలిగి ఉందని దీని యొక్క ఎక్స్ షోరూం ధర 16 లక్షల నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. కార్పొరేట్ మేనేజర్ ఎస్వీఎస్ రావు , మార్కెటింగ్ మేనేజర్ పవన్ సాయి కళ్యాణ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆటోమోటివ్ మ్యానుఫ్యాక్చరర్స్ ప్రైవేట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ కార్తీక్ నాయక్, నియాన్ మోటార్స్ జనరల్ మేనేజర్ మురళి, మహీంద్రా సంస్థ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.



NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# సుప్రీంలో టెల్కోలకు ఎదురుదెబ్బ

### ఎజిఆర్ బకాయిలు చెల్లించాల్సిందే




**న్యూఢిల్లీ :**

ప్రయివేటు రంగంలోని టెల్కోలకు సుప్రీంకోర్టులో తీవ్ర ఎదురుదెబ్బ తగిలింది. సర్దుబాటు చేసిన స్థూల రెవెన్యూ (ఎజిఆర్) బకాయిల గణనలో తప్పులను సరిదిద్దాలంటూ వొడాఫోన్ ఐడియా, భారతీ ఎయిర్‌టెల్ సహా పలు కంపెనీలు దాఖలు చేసిన పిటిషన్‌లను న్యాయస్థానం గురువారం కొట్టివేసింది. 2019లో అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలపై టెల్కోలు గతేడాది క్యూరేటివ్ పిటిషన్ దాఖలు చేశాయి. దీనిపై ఓపెన్ కోర్టులో నిర్ణయం ప్రకటించాలని కోరాయి. క్యూరేటివ్ పిటిషన్ అనేది సుప్రీంకోర్టులో చివరి ప్రయత్నం.. ఆ తర్వాత కోర్టును ఆశ్రయించడానికి చట్టపరమైన మార్గం ఉండదు. సాధారణంగా ఇలాంటి పిటిషన్లను న్యాయమూర్తులు ఛాంబర్‌లో పరిశీలించి.. విచారణకు అర్హత ఉందో.. లేదో నిర్ణయిస్తారు. ఈ కేసును చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, బిఆర్ గవారులతో కూడిన ధర్మాసనం విచారించింది. క్యూరేటివ్ పిటిషన్‌లను ఓపెన్ కోర్టులో లిస్ట్ చేయాలన్న పిటిషన్లను ధర్మాసనం తాజాగా కొట్టివేసింది. ఎజిఆర్ బకాయిలను నిర్ణయించడంలో అనేక లోపాలున్నాయని.. మొత్తం రూ.లక్ష కోట్లకుపైగా ఉన్నాయంటూ టెలికాం కంపెనీలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటిషన్‌ను ఇంతకు ముందు జులై 2021లో కోర్టు తిరస్కరించింది. తాజా తిరస్కరణతో వొడాఫోన్ ఐడియా షేర్లు 10శాతం పతనమయ్యాయి.

# 2030 నాటికి భారత్ మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థ : ఎస్అండ్‌పి

న్యూఢిల్లీ : ప్రపంచంలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని ఎస్అండ్‌పి గ్లోబల్ అంచనా వేసింది. వచ్చే 2030 నాటికి పట్టణ గృహ ఆదాయాల బలంతో జపాన్‌ను అధిగమించగలదని పేర్కొంది. ప్రస్తుతం భారత్ ఐదో స్థానంలో ఉంది. చైనా తర్వాత భారత్ రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారనుందని ఎస్అండ్‌పి పేర్కొంది. 2022లో 3.5 లక్షల కోట్ల డాలర్లుగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ.. 2030 నాటికి 7.3 లక్షల కోట్ల డాలర్లకు చేరొచ్చని అంచనా వేసింది. ఈ వేగవంతమైన ఆర్థిక విస్తరణ వచ్చే ఆరేళ్లలో జపాన్‌ను అధిగమించేలా చేయవచ్చని పేర్కొంది.

# ఉద్యోగులను అభినందించిన జిఎం దేవేందర్..



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్

:మందమర్రి ఏరియ జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా జిఎం గజర్ల దేవేందర్ చేతుల మీదుగా శుక్రవారం మద్దెల శంకర్, పోలోజు రమేష్ లకు మెరిట్ స్కాలర్షిప్ చెక్కులను పంపిణీ చేశారు. వైద్య విద్య చదువుతున్న సింగరేణి ఉద్యోగుల బిడ్డల పేరిట చెక్కులను అందజేశారు. ఎస్ అండ్ పిసి డిపార్ట్మెంట్ లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న మద్దెల శంకర్ కుమార్తె కుమారి మద్దెల పావనికి. సివిల్ డిపార్ట్ మెంట్ జనరల్ మజ్దూర్ గా పనిచేస్తున్న పోలోజు రమేష్ కుమారుడు పోలోజు సందీప్ ల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుతున్న ఉద్యోగుల పిల్లలను ప్రోత్సహించేందుకు సింగరేణి సంస్థ మెరిట్ స్కాలర్షిప్ లను అందజేస్తుందని తమ పిల్లలను ఉన్నత చదువుల దిశగా ప్రోత్సహించినందుకు తల్లి దండ్రులను జనరల్ మేనేజర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఆఫీస్ సూపరింటెండెంట్ రాజలింగు పాల్గొన్నారు.

## గంజాయి వేటలో మందమర్రి పోలీస్..





నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

మందమర్రి పట్టణంలోని విద్య నగర్, ఎస్సి, ఎస్టీ కాలనీలో శుక్రవారం పట్టణ ఎస్సై రాజశేఖర్ నేతృత్వంలో డాగ్ స్క్వాడ్ చే తనిఖీలు చేశారు. శిథిలావస్థలో ఉన్న గృహాలు, బస్తి సరిహద్దుల్లో, చెట్ల పొదల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ పై అధికారుల ఆదేశాలు సూచనలతో పట్టణంలోని విద్య నగర్, ఎస్సి, ఎస్టీ కాలనీలో డాగ్ స్క్వాడ్ తో పోలీస్ సిబ్బంది తనిఖీలు చెప్పటడం జరిగిందని అన్నారు. నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ పదార్థాల ఎన్.డి.పి.ఎస్ చట్టం కింద మత్తు పదార్థాల ఉత్పత్తి, తయారీ, సాగు, అమ్మకం, కొనుగోలు, రవాణా, నిలువ చేయడం తీవ్రమైన నేరం అని అన్నారు. మత్తు పదార్థాల పై ఉక్కుపాదం మోపుతూ మరోవైపు అదే స్థాయిలో మత్తుకు బానిసలు కావద్దని, బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. మత్తుకు బానిస కావడం మత్తు పదార్థాలతో గతంలో వ్యాపారం చేసిన వారిని గుర్తించి కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. నేర చరిత్ర కలిగిన నేరస్తుల కదలికలపై పోలీస్ నిఘా ఎల్లప్పుడూ ఉంటుందని హెచ్చరించారు. గతంలో పలు నేరాలకు, మత్తు మందుకు అలవాటు పడిన వారితో అలాగే వారి కుటుంబాలతో ఎస్సై నేరుగా మాట్లాడి కౌన్సెలింగ్ ద్వారా వారిలో వచ్చిన మరుపు గురించి తెలుసుకున్నారు. ఈ తనిఖీలు కేవలం విద్య నగర్, ఎస్సి ఎస్టీ కాలనీ మాత్రమే పరిమితం కాదని మందమర్రి వ్యాప్తంగా ఈ తనిఖీలు ఉండనున్నట్లు స్పష్టం చేశారు. బస్తీలో కొత్తవారు, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన, మత్తు పదార్థాలను గుర్తించిన సామాజిక బాధ్యతగా 100 నెంబర్ కు సమాచారం అందించాలని బస్తి ప్రజలకు ఎస్సై విజ్ఞప్తి చేసారు. ఎస్సై రాజశేఖర్ వెంట ఏ.ఎస్సై మాజిద్, అజయ్, మహేష్, రమేష్, రాజేష్ ఉన్నారు.

## రాగల మూడ్రోజులు తెలంగాణకు వర్షాలు

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక

హైదరాబాద్, తెలంగాణలో రాగల మూడురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ను ఆజరీ చేసింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మలుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, మన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

# సింగరేణి కార్మికుల లాభాల వాటా 33శాతం...



## ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి


## సగటున కార్మికునికి లక్ష 90 వేలు...

## గతం కంటే 1 శాతం పెరిగిన వాట..

సింగరేణి కార్మికులకు దసరా కానుకగా 33 శాతం లాభాల బోనస్ శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లీ భట్టి విక్రమార్క ప్రకటించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం నికర లాభాలు 4701 కోట్ల రూపాయలు కాగాఇందులో రూ.2,412 కోట్లలో 33 శాతం (796 కోట్లు) లాభాల బోనస్ ను బోనస్ గా ప్రకరించారు. గత ఏడాది కంటే అదనంగా ఒక్క శాతం పెరిగింది. రూ.2,289 కోట్లతో సింగరేణి భవిష్యత్, వ్యాపార విస్తరణ ప్రణాళి కల కోసం కేటాయించారు. సగటున ఒక్కో కార్మికుడికి ఒక లక్ష 90 వేల రూపాయల లాభాల బోనస్ రావచ్చని అంచనా.గతేడాది కన్నా రూ.20 వేలు అదనంగా (సుమారు)చెల్లింపు జరగవచ్చు సింగరేణి చరిత్రలో అత్యధిక బోనస్ తొలిసారిగా పొరుగు సేవల సిబ్బందికి లాభాల బోనస్ చెల్లింపునకు నిర్ణయం సగటున రూ.5 వేల వరకు చెల్లింపుకు అంగీకారం కుదిరింది. ఈ సందర్భంగా సింగరేణి కార్మికుల పనితీరును, సంస్థ ప్రగతిని సీఎం, డిప్యూటీ సీఎం కొనియాడారు. కార్మికుల పక్షాన ప్రభుత్వానికి సీఎండీ, కార్మిక సంఘాలు, అధికారుల సంఘాల కృతజ్ఞతలుసింగరేణి భవన్, సెప్టెంబరు 20, 2024 దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు తీపి కబురు తెలిపింది. గత ఆర్థిక సంవత్సరం (2023-24) సింగరేణి సాధించిన 4701 కోట్ల రూపాయల లాభాలలో సంస్థ వ్యాపార విస్తరణ ప్రణాళికల కోసం రూ.2,289 కోట్ల కేటాయించగా. మిగిలిన 2412 కోట్ల రూపాయలపై 33 శాతాన్ని లాభాల వాటా బోనస్ గా కార్మికులకు చెల్లించనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. శుక్రవారం రాష్ట్ర మంత్రిమండలి సభ్యులతో కలిసి సచివాలయంలో లాభాల బోనస్ ప్రకటించారు. 33 శాతం వాటా కింద రూ. 796 కోట్లను కార్మికులకు లాభాల వాటాగా చెల్లిస్తుండగా ఒక్కొక్క కార్మికుడు సగటున రూ.1,90,000 వరకు అందుకోనున్నాడు. సింగరేణి చరిత్రలో ఇదే అత్యధిక లాభాల వాటా బోనస్ గా నిలువనుంది. అలాగే సింగరేణి చరిత్రలో తొలిసారిగా సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా లాభాల బోనస్ ను వర్తింపజేస్తున్నట్లు తెలిపారు.

### గతం కన్నా 85 కోట్లు అధికం..

2022 -23 ఆర్థిక సంవత్సరంలో లాభాల వాటా కింద ప్రకటించిన 32 శాతంతో రూ.711 కోట్లను కార్మికులకు పంపిణీ చేయగా ఇప్పుడు 33 శాతంతో రూ.796 కోట్లు పంపిణీ చేస్తున్నారు. ఇది గతం కన్నా 85 కోట్లు అధికం. అప్పుడు సగటున ఒక లక్ష 90 వేల రూపాయలు అందుకోబోతున్నారు. గత ఆర్థిక సంవత్సరం సంస్థలో అత్యధికంగా 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరపడంతో ఎప్పుడూ లేనంతగా రూ.4701 కోట్ల నికర లాభాలను కంపెనీ ఆర్జించింది. 1990 దశకంలో తీవ్ర నష్టాల్లో ఉన్న సింగరేణి సంస్థను కార్మికులు, అధికారులు సమష్టిగా కృషి చేసి లాభాల బాట పట్టించారు. ఈ నేపథ్యంలో కార్మికులకు లాభాల్లో వాటా ఇచ్చి ప్రోత్సహించాలని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తింపు కార్మిక సంఘం ఏ ఐ టీ యు సి కృషి మేరకు ప్రకటించింది. 1999 -2000 సంవత్సరం లో తొలిసారిగా నాడు వచ్చిన 300 కోట్ల రూపాయల లాభాల్లో 10% అనగా 30 కోట్లను లాభాల వాటా బోనస్ గా ప్రకటించారు. నాడు కంపెనీలోఉన్న ఒక లక్ష 8 వేల మంది కార్మికులకు ఒక్కొక్కరికి సగటున 2,782 రూపాయలను లాభాల వాటాగా పంపిణీ చేశారు. ఈ సాంప్రదాయం దేశంలోని ఏ ప్రభుత్వ రంగ సంస్థలోనూ లేదు. నాటి నుంచి సింగరేణి సంస్థ వరుసగా లాభాలు సాధిస్తూ దేశంలోనే అగ్రస్థాయి సంస్థగా నిలుస్తూ వస్తోంది. దీనితో లాభాల వాటా బోనస్ను ప్రతీ ఏడాది పెంచుతూ కార్మికులకు పంపిణీ చేస్తున్నారు. 2013-24లో లాభాల బోనస్ 20 శాతాని కి పెరిగింది. అప్పుడు సగటున



కార్మికుడు 13,751 రూపాయలు లాభాల వాట బోనస్ గా అందుకున్నారు. 2021- 22 నాటికి ఇది 30 శాతానికి చేరుకోగా సగటున కార్మికుడికి సుమారు 90 వేల రూపాయల వరకు లాభాల వాటా అందింది. ఈ ఏడాది సింగరేణి చరిత్ర లోనే అత్యధికంగా 33 శాతం లాభాల వాటా బోనస్ గా ప్రకటించడం వలన మస్టర్లు అధికంగా ఉన్న కార్మికులు 2.5 లక్షలకు పైగా బోనస్ అందుకునే అవకాశం ఉంది. అయితే సగటున మాత్రం 1,90,000 రూపాయలను కార్మికులు అందుకోనున్నారు.

### తొలిసారిగా పొరుగు సేవల ( అవుట్ సోర్స్ )సిబ్బందికి కూడా బోనస్ ప్రకటించింది.

సింగరేణి కాలరీస్ చరిత్రలో తొలిసారిగా ఈ ఏడాది పొరుగు సేవల కింద పని చేస్తున్న కాంట్రాక్టు, ఒప్పంద కార్మికుల కూడా లాభాల బోనస్ను చెల్లించాలని నిర్ణయించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. కంపెనీలో 25 వేల మంది వరకు కాంట్రాక్టు, పొరుగు సేవల సిబ్బంది పనిచేస్తున్నారు. వీరిలో గత ఆర్థిక సంవత్సరంలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారికి నిబంధనల ప్రకారం బోనస్ చెల్లించనున్నారు. సగటున రూ.5 వేల వరకు లాభాల బోనస్ను కాంట్రాక్టు కార్మికులు పొందే అవకాశం ఉంది.

### బహుముఖ వ్యాపార విస్తరణ

ఈ ఏడాది వచ్చిన 4701 కోట్ల రూపాయల లాభాలలో 2289 కోట్ల రూపాయాలను కంపెనీ విస్తరణ, అభివృద్ధి పనుల కోసం కేటాయిస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కంపెనీ ఆర్థిక సుస్థిరత, భవిష్యత్ కోసం రాష్ట్ర ప్రభుత్వ మార్గ నిర్దేశంలో బహుముఖ వ్యాపార విస్తరణ చర్యలు చేపడుతున్నట్లు ప్రకటించారు. ఇందులో భాగంగా సోలార్ విద్యుత్ను 1,000 మెగావాట్లకు పెంచాలని, రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని, ప్రస్తుత 1200 మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో మరో 800 మెగావాట్ల సామర్థ్యంకల సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, రామగుండంలో తెలంగాణ జెన్కో భాగస్వామ్యంలో 800 మెగావాట్ల ప్లాంట్ను, ఒడిశాలో 2400 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలిపారు. సింగరేణి సంస్థలో వీకే ఓసీ, గోలేటి ఓసీ, నైనీ ఓసీలను ఈ ఏడాది ప్రారంభించనున్నట్లు, తద్వారా ఏడాది ఉత్పత్తి లక్ష్యం 72 మిలియన్ టన్నులకు చేరుకోనుందన్నారు. అలాగే నూతన సీహెచ్పీల నిర్మాణం, కార్మికుల సౌకర్యార్థం క్వార్టర్లు, కార్మికుల పిల్లల కోసం సింగరేణి పాఠశాల ఆధునికీకరణ, రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు, ఏరియా ఆసుపత్రుల ఆధునికీకరణ, క్యాథ్ ల్యాబ్ల ఏర్పాటు, క్యాంటీన్ల ఆధునికీకరణ, హైదరాబాద్లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ వ్యాపార విస్తరణ చర్యలతో కంపెనీకి ఉజ్వల భవిష్యత్ ఉందని, కాబట్టి కార్మికులు, అధికారులు సమర్థంగా పనిచేస్తూ రక్షణ, నాణ్యతతో కూడిన ఉత్పత్తికి కృషి చేసి సంస్థను


**సంవత్సరాల వారీగా కార్మికులకు లాభాల వాటా (రూ.కోట్లలో..)**

| సంవత్సరం | లాభాలు | ఇచ్చినవి | శాతం |
|---|---|---|---|
| 2009-10 | 286.01 | 42.88 | 16 |
| 2010-11 | 351 | 56.16 | 16 |
| 2011-12 | 358.27 | 60.09 | 17 |
| 2012-13 | 401 | 72.18 | 18 |
| 2013-14 | 418 | 83.60 | 20 |
| 2014-15 | 491 | 103.11 | 21 |
| 2015-16 | 1001.17 | 230.26 | 23 |
| 2016-17 | 395.38 | 98.84 | 25 |
| 2017-18 | 1212 | 327.84 | 27 |
| 2018-19 | 1766 | 494.48 | 28 |
| 2019-20 | 993.86 | 278.28 | 28 |
| 2020-21 | 272.64 | 79.74 | 29 |

ఆదర్శవంతమైన కంపెనీగా తీర్చిదిద్దాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర మంత్రులు రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యేలు గడ్డం వివేక్, గడ్డం వినోద్, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ప్రేంసాగర్ రావు, ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డి, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రాతినిధ్య సంఘ నాయకులు జనక్ ప్రసాద్, అధికారుల సంఘం నాయకులు లక్ష్మీ పతి గౌడ్, జీఎంలు సుభానీ, రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.సింగరేణి కార్మికులకు లాభాల వాటా ను ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి, ఉప ముఖ్యమంత్రి కి కార్మికుల తరఫున సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి సంస్థలో గల 41,500 మంది కార్మికులు, అధికారులకు ఈ బోనస్ ను దసరా పండుగకు ముందు చెల్లించేందు ఏర్పాట్లు చేయాలని ఆయన సిబ్బంది, ఆర్థిక శాఖలకు ఆదేశాలు జారీ చేశారు.

### కె ల్ మహేంద్ర కృషి తో బోనస్

ప్రపంచ చరిత్ర లో లేని విధంగా సింగరేణి కార్మికులు లాభాల వాటా పొందుతున్నారు. దీనికి ప్రధాన కారణం ఏ ఐ టీ యు సి నాయకుడు మహేంద్ర గారు. 1999 లో సర్ఫేస్ మైనర్ కు వ్యతిరేకంగా అప్పటి ( నేడు కూడా) గుర్తింపు కార్మిక సంగం ఏ ఐ టీ యు సి నాయకత్వం లో సమ్మె జరిగింది. ఈ సందర్భంగా చర్చలకు గుర్తింపు సంఘాన్ని ఆహ్వానించిన సి ఎం చంద్ర బాబు సమ్మె నష్టాన్ని కార్మికుల నుంచి వాసులు చేస్తానని హెచ్చరించారు. దీనితో లాభం వస్తె పంచు తార ? అని చర్చలకు నాయకత్వం వహిస్తున్న మహేంద్ర ప్రశ్నించడం తో అందుకు సిఎం అంగీకరించారు. ఊహించని విధంగా ఆ ఏడాది



మొదటి సారి కంపనీ కి లాభాలు రాగ 10 శాతం ప్రకటించింది. ఇప్పుడు అది 33 శాతం కు చెరుకున్నది.

పోతుల పరంధాం కుమార్
సీనియర్ జర్నలిస్టు
9705346713

Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త



తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శనివారం 21-09-2024

05

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో చిర్రి బాలరాజు



**ఏలూరు జిల్లా, నిలగిరి వార్త ప్రతి నిది :**
ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నేడు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పోలవరం తెలుగుదేశం కన్వీనర్ బోరగం శ్రీనివాస్ ప్రారంభించారు. ఇది మంచి ప్రభుత్వం! ఎందుకంటే సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కల తొడిగి మొదటి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అనే ప్రజల చేత అనిపించుకుంటుంది కూటమి ప్రభుత్వం ఈ వం ద రోజుల్లో ప్రజలకీ చేసిన కొన్ని ముఖ్యమైన కార్యక్రమలు మెగా డిఎస్ సి, పెంక్షన్ 1000/- %తీం% పెంచి ఇవ్వడం, రాష్ట్రము అంతట అన్న కాంటెన్లు ఏర్పాటు చెయ్యడం ఇంకా ప్రభుత్వం చేసిన చాలా విషయాలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి మండలం పి రాజవరం పంచాయతీ సంబంధించిన ప్రజల నుండి వినతులు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు స్వీకరించడం జరిగింది వీటి సమస్యకు పరిష్కారం ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి మండల అధ్యక్షులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధికి లక్ష రూపాయల విరాళం

### అందించిన దోర్నాల బి.ఎం. డిగ్రీ కళాశాల యజమాన్యం



**పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 20.**

విజయవాడ వరద బాతుల సహాయార్ధం పెద్ద దోర్నాల మండలంలోని భ్రమరాంబ మల్లికార్జున డిగ్రీ కళాశాల యజమాన్యం 1,00000 అక్షరముల లక్ష రూపాయలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయ నిధి క్రింద ఎర్రగొండ పాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి. ఎరిక్షన్ బాబుకు శుక్రవారం అంద జేశారు. ఈ సందర్భంగా వరదబాతుల కు తమ వంతు కృషి చేసినందుకు ఎరిక్షన్ బాబు భ్రమరాంబ మల్లికార్జున డిగ్రీ కళాశాల యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్నగుడుపాడు గ్రామపంచాయతీలో తాసిల్దార్ శాంతి, ఆధ్వర్యంలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమం





**పెద్దదోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 20.**
పెద్ద దోర్నాల మండలం చిన్నగుడుపాడు గ్రామపంచాయతీ లో తాసిల్దార్ కే శాంతి ఆధ్వర్యంలో మన మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం శుక్రవారం జరిగింది. చిన్న గుడిపాడు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి పాంప్లెట్స్ అందించి,ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అతికించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ తాసిల్దార్, పంచాయతీ కార్యదర్శి వీఆర్వోలు, సచివాల సిబ్బంది, టిడిపి నాయ కులు దొడ్డ శేషాద్రి,దొడ్డ. రాజబాబు గుండపునేని. వెంకటరత్న కాకర్ల. ధర్మారావు ,ప్రజలు కార్యకర్తలు పాల్గొని మన మంచి ప్రభుత్వం100 రోజులు పూర్తి చేసుకొని సందర్భంగా ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడం జరిగింది.

## జూనియర్ కళాశాలలో తనిఖీ చేసిన జిల్లా ఇంటర్ అధికారి శంకర్



**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**
నవాబుపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ అధికారి ఎన్ శంకర్ నాయక్ ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలోని విద్యార్థులతో మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి తన లక్షన సాధన కోసం జీవిత లక్ష్యాన్ని చేరుకోవాలంటే నిరంతరం కృషి చేసి పట్టుదలతో ముందడుగు వేయాలన్నారు. కాబట్టి విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో పట్టు విడవకుండా లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. కళాశాలలో విద్య బోధన అందించేందుకు అనుభవం కలిగిన అధ్యాపకులు ఉన్నారు కాబట్టి వారి సేవలను వినియోగించుకోవాలన్నారు. డి ఐ ఈ ఓ శంకర్ నాయక్ ను కళాశాల ప్రిన్సిపాల్ సురేష్వర్ స్వామి సిబ్బంది శాలువాతో సన్మానించారు. అనంతరం కళాశాల అధ్యాపకులతో సమావేశమై వారికి తగిన సూచనలు అందించారు. మరియు కళాశాల నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మంజుల, నరేష్, రమేష్, శ్రీనాథ్, వెంకటయ్య, ఉషారాణి, రవీంద్ర నాయక్, కరుణాకర్, జూనియర్ అసిస్టెంట్ సందీప్, రికార్డ్ అసిస్టెంట్ కీర్తి శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లు ప్రారంభించిన ఎమ్మెల్యే







**ఎమ్మిగనూరు నీలగిరి వార్త (20 సెప్టెంబర్)**
ఎమ్మెల్యే డా. బి వి జయనాగేశ్వర రెడ్డి స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప సర్కిల్, శ్రీనివాస సర్కిల్ కూడళ్లలో 5 రూపాయలకే అన్నం పెట్టె అన్నా క్యాంటీన్‌లను ప్రారం భిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా బి వి జయ నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలోని నిరుపేదల ఆకలి కష్టాలు తీరనున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదల ఆకలిని తీర్చడానికి అన్నా క్యాంటీన్ లను తిరిగి ప్రారంభించారని పేర్కొన్నారు. ఇక నుండి ఎమ్మిగనూరు పట్టణంలో యాచకులు, నిరుపేద విద్యార్థులు, రైతులకు కేవలం 5 రూపాయలకే ఉదయం టిఫిన్, మద్యాహ్నం మరియు రాత్రి కడుపునిండా భోజనం లభిస్తుందని పేర్కొన్నారు. ఎమ్మిగనూరు పరిసర పల్లెల్లో ఉండే నిరుపేద విద్యార్థులు, కోచింగ్ తీసుకునే నిరుద్యోగులు, వ్యవసాయ పనులు నిమిత్తం పట్టణానికి వచ్చే రైతులు ఇక నుండి వందల రూపాయలు చెల్లించి భోజనం చేసే అవసరం లేదని కేవలం 5 రూపాయలకే రుచికరమైన భోజనం అన్నా క్యాంటీన్ ద్వారా అందిస్తున్నం దుకు తమకు ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డా బి వి జయనాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. అన్నా క్యాం టీన్‌ను ఎమ్మిగనూరు పట్టణంలోని టిడిపి నాయకులు, కార్య కర్తలతో కలిసి ప్రారంభించి నిరుపేదలతో కలిసి అల్పాహారం తీసుకొని ఆహార నాణ్యత, రుచిని పరిశీలించడం జరిగినది.

## ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి100 రోజుల ప్రత్యేక గ్రామసభ

**పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 20.**



మండల కేంద్రమైన పెద్దోర్నాల్లోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కూటమి ప్రభుత్వంలో చేసిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి గురిం చి ప్రజలకు వివరించేందుకు గ్రామ సభ ద్వారా ప్రజలకు తెలి యజేయడమైనది. ఈ కార్యక్రమం మండల స్పెషల్ ఆఫీసర్ జగన్నాథ రావు ( డి టి డబ్ల్యూ ఓ) అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ పి.అశోక్ బాబు మాట్లాడుతూప్రజలు ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి ప్రభు త్వాన్ని మెజార్టీతో ప్రజలు గెలిపించారన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గూడూరు. ఎ రీ క్షన్ బాబును ప్రజలు గెలిపించి ఉంటే అసెంబ్లీ లో మాతో పాటు కూర్చుంటే వాడు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలలో నిరుద్యోగ యువతకు అందగా నిలబడుతూ మెగా డీఎస్సీ తో 16.437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మొదటి సంతకం చేశారన్నారు. పింఛన్ 1000 నుండి నాలుగు వేల వరకు పెంచి,మొదటి నెలలో ప్రతి ఒక్కరికి 7000చొప్పున పంపించేసిన ఘనత చంద్రబాబుది అన్నారు. పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం ఐదు రూపాయలతోనే 175 అన్న క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. ప్రజలకు నిద్రలే కుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టను రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించింది ఎన్ డి ఏ ప్రభుత్వం అన్నారు. విజయవాడ నగరంలో వరదలలో ఇబ్బందులు పడుతున్న ప్రజ లను చూసి 10 రోజుల పాటు బస్సులో ఉండి నిద్రాహారాలు మాని ప్రజలను ఓ తండ్రిలా కాపాడుతున్న ది చంద్రబాబు అన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూ డూరి. ఎరిక్షన్ బాబు.మాట్లాడుతూ ఎన్డీఏ ,ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా అభివృద్ధి కార్యక్ర మాలు వేయించారన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గానికి 15వేల కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు ఎన్డీఏ ప్రభుత్వం నిధులు మంజూరు చేశారన్నారు . సీసీ రోడ్లు, కరెంటు లేని చెంచు గూడాలను సర్వే చేయించి విద్యుత్తు లైన్లో లాగుతు న్నారు అన్నారు.మండలానికి 25 గోశాలలు మంజూరు చేసింది చంద్రబాబు అన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి ఇనుముల. నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 18 కులాలకు విశ్వకర్మ యువజన పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. దీని ద్వారా 18 కులాలు ఆర్థిక అభివృద్ధి చెందాలని ప్రధానమంత్రి మోడీ ఆశయమన్నారు. పీఎం జన్మన్ పథకం కింద ఎస్టీ లకు 11 మౌలిక సదు పాయాలకు 22 వేల కోట్ల రూపాయలు మంజుల చేశా రన్నారు. ఆవాస్ యోజన పథకం కింద ప్రతి ఒక్కరికి గృహాలు మంజూరు చేసింది ప్రధానమంత్రి మోడీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో నేషనల్ హైవే రోడ్ల కు నిధులు మంజూరు చేశారు. దీంతో హైవే పనులు శరవేగముతో జరుగుతున్నా యన్నారు. పీఎం జన్మన్ పథకం ద్వారా చెంచు గిరిజనులకు, విద్యుత్తు నాణ్యమైన విద్య, నాణ్యమైన ఆరోగ్యము, తదితర మౌలిక సదుపాయాలను ప్రతి ఒక్కరికి అందేలాగా చూడాల్సిన బాధ్యత అధికారులపై. ఉన్నదన్నారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జగన్నాథ రావు ( డి టి డబ్ల్యూ ఓ ), ఎంపీడీవో నాసర్ రెడ్డి, తాసిల్దార్, సర్పంచి చిత్తూరి. హారిక, జడ్పిటిసి లతా బాయ్, ఎర్రగొండపాలెం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి ఇనుముల నాగేశ్వరరావు. పెద్ద దోర్నాల మండల బిజెపి కన్వీనర్ గండి వీరారెడ్డి., మండలం ఎంఈఓ బి. మ స్తాన్ నాయక్, పశు వైద్యాధికారి, పంచాయతీ రాజ్ ఏ. ఈ. రవీంద్రారెడ్డి, ఆర్డబ్ల్యూసిఐ ఏ.ఈ భ్రమరాంబికా దేవి, తెలుగు ఏపీఎం డి. పోలయ్య, మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఏరువ. మల్లికార్జున్ రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, రావి క్రింది. సుబ్బరత్నం, మాజీ జెడ్పిటిసి జంగిలి. పిచ్చయ్య, అంబటి వీరా రెడ్డి, తంగిరాల అశోక్ రెడ్డి, సీతా రెడ్డి, కె సుబ్బారెడ్డి,జనసేన పార్టీ మండల కన్వీనర్ మురళి, ఎన్ డి ఏ పార్టీ నాయకులు, కార్యకర్తలుఅభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎల్ బి సి టన్నల్ మూడేళ్లలో పూర్తి చేస్తాం

**4,400 కోట్లు మంజూరు ఇస్తున్నాం**

**అధికారులతో సమీక్ష సమక్షంలో పాల్గొన్న ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క**

**భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**తాగునీటి ప్రాజెక్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత**

**డిండి ఎత్తిపోతల పూర్తి చేస్తాం**

**సెప్టెంబర్ 20 - 2027 నాటికి ఎస్ఎల్బీసీ పూర్తి**

**చిత్తశుద్ధితో ఉమ్మడి నల్గొండ జిల్లా తాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తాం**

**పదేండ్లు నక్కల గండి ప్రాజెక్టులో తట్టెడు మట్టి ఎత్తలేదు**

**నల్లగొండ జిల్లా ప్రాజెక్టులపై చిత్తశుద్ధి లేని బిఆర్ ఎస్ పార్టీ**

**దేశంలో ఎక్కడలేని విధంగా శ్రీశైలం నుండి నీటిని గ్రావిటీ ద్వారా నీటిని తీసుకునే ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టు**

**జిల్లాను సస్యశ్యామలం చేయడమే ముఖ్య ఉద్దేశం**

**మన్నెవారిపల్లి ఎస్ఎల్బీసీ టెన్నల్ వద్ద అధికారులతో సమీక్ష సమావేశం**





**నల్గొండ జిల్లా దేవరకొండ నీలగిరి వార్త**
ఎస్ ఎల్ బి సి టన్నల్ వచ్చే మూడేళ్లలో సెప్టెంబర్ ఇదే తేదీ 20 -2027 నాటికి పూర్తి చేస్తామని భారీ నీటిపారుదల శాఖ మంత్రి నల్ల మాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా సాగునీటి ప్రాజెక్టుల పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం మన్నవారిపల్లి ఎస్ఎల్బీసీ టర్నల్ ఏఎంఆర్ ఎస్ఎ ల్బీసీ ప్రాజెక్టు శుక్రవారం ఏర్పాటుచేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా నీటిపారుదల రెవిన్యూ ఫారెస్ట్ వివిధ డిపార్ట్మెంట్ల అధికా రులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధా న్యత ఇస్తూ పూర్తి చేయడానికి అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ రాష్ట్రస్థాయి నీటిపారుదల అధికారులు జిల్లా ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం ఎస్ఎల్బీ సీని పూర్తి చేయడం కోసం హైదరాబాదులో జరిగే రాష్ట్ర క్యాబి నెట్ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి సహచర మం త్రులతో కలిసి 4 వేల 400 కోట్ల రూపాయలకు మంజూరుకు అనుమతులు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వం నల్గొండ జిల్లాలోని ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని దేవరకొండ ఎస్ఎల్బీసీ తన్నల్ వద్ద కుర్చీ వేసుకొని ఓ మహానుభావుడు ప్రాజెక్టు పూర్తి చేస్తానని వరగల్పాలు పలికి నేడు అడ్రస్ గల్లం తయిందని తెలిపారు. ఎంత కష్టమైనా ఎంత నష్టమైనా ప్రాజె క్టులను పూర్తి చేయడంలో వెనకడుగు వేసేది లేదని తెలిపారు దిండి రిజర్వాయర్ ప్రాజెక్టు 90% పూర్తయిందని ప్రాజెక్టుకు సైతం ఫారెస్ట్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సమస్యలను అధిగమించి పూర్తి చేస్తామని తెలిపారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రభుత్వం ప్రత్యేక ప్రాజెక్టు కింద నిధులు కేటాయించి పూర్తి చేస్తామని ఆయన తెలిపారు దేశంలోనే తన్నాల ద్వారా శ్రీశైలం నుండి 826 డెడ్ స్టోరేజ్ నుండి నీటిని తీసుకునే ఏకైక ప్రాజెక్టు దేశంలో ఎక్కడా లేదని తెలిపారు. దేవరకొండ ఎమ్మెల్యే నేనా వత్ బాలునాయక్ మాట్లాడుతూ ఎస్ఎల్బీసీ ప్రాజెక్టుపై రాష్ట్ర ఆర్థిక మంత్రి భారీ నీటిపారుదల శాఖ మంత్రి ముఖ్య మంత్రి సైతం దృష్టి సారించారని తమ ప్రాంత సస్యశ్యామలం చేయ డం కోసం నిధులు కేటాయిస్తూ వేగవంతం చేయడానికి కృషి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంటు ఎంపీ రఘువీర్ రెడ్డి మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే నోముల వీరేశం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఎమ్మెల్సీలు కోటిరెడ్డి అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హజ్రత్ షేక్ షాబుద్దీన్ ఉర్సు ఉత్సవాల్లో యంపి సురేష్ కుమార్ షేట్కర్‌తో కలిసి పాల్గొన్న మాజీ మంత్రి చంద్రశేఖర్





**జహీరాబాద్ నీలగిరి వార్త 20:**
జహీరాబాద్ మండల పరిధిలోని శేఖపుర్ గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న ఉర్సు ఉత్సవాల్లో కాంగ్రెస్ నేత మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డాక్టర్ ఏ.చంద్రశేఖర్ పాల్గొని అత్యంత భక్తి శ్రద్ధలతో దర్గాను దర్శించి ప్రత్యేక ప్రార్ధనలు చేసి చదర్ సమర్పించారు. అనంతరం దర్గా ఉత్సవాలకు వచ్చిన భక్తులకు ఉర్సు ముబారక్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందలాది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ప్రతి ఏటా ఉర్సు ఉత్సవాలు నిర్వహించడం, కుల మతాల కతీతంగా భారీ సంఖ్యలో భక్తులు పాల్గొనడం ఎంతో ఆనందదాయకమని కొనియాడారు. ఆ బాబా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దర్గ కమిటీ నిర్వాహకులు, కాంగ్రెస్ నాయకులు తన్వీర్, జావీద్ అలీ, కాజా మీయ, ఉగ్గెల్లి రాములు, మక్సుద్,హార్షద్ అలీ, శాఖీర్ అలీ,యుత్ కాంగ్రెస్ ఎన్ యస్ యు ఐ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల మార్పులు, చేర్పుల, తొలగింపుల గురించి మండల ఎమ్మార్వో కలిసిన బీఎస్పీ నాయకులు



**ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 20**
ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామపంచాయతీలో గల.. ఓటర్ల, మార్పులు చేర్పులు, చేయాలని కోరుతూ... అలాగే గ్రామంలో గత 20 సంవత్సరాల క్రితం జీవనోపాధి కోసం వలస వచ్చిన కొంతమంది ఓటర్ల జాబితాను మరొకసారి పున:సమీక్ష చేసి, గ్రామంలో లేనటువంటి వ్యక్తుల ఓట్లను తొలగించమని బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు ఖమ్మం జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ పల్లెపొంగు విజయ్ కుమార్ మరియు మండల మాజీ అధ్యక్షులు పల్లెపొంగు రాజశేఖర్ ఆధ్వర్యంలో మండల ఎమ్మార్వో సునీత ఎలిజబెత్ గ కలిసి విన్నవించడం జరిగింది.

## 7వ జాతీయ పోషణ మాసం సందర్భంగా అవగాహన కల్పించిన ఏసీడీపీఓ





**ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 20**
7వ జాతీయ పోషణ మాసం సందర్భంగా న్యూ లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు మైత్రి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ఏసీడీపీఓ శారద శాంతి మాట్లాడుతూ 14 సంవత్సరాల బాలికలకు రక్త హీనత లక్షణాలు,కారణాలు, నివారణపై అవగాహన కల్పించారు.పోషణ మాసం సందర్భంగా సమతులాహారం గురించి, బి.ఎం.ఐ, ఎత్తుకు తగ్గ బరువు,ఆ వయస్సు లో ఎంత ఎత్తు,బరువు ఉండాలి అనే విషయం గురించి తెలియజేసారు..విటమిన్ ఎన్ని రకాలు, ఏ విటమిన్ లోపం వల్ల ఏ ఏ జబ్బులు వస్తాయి రాకుండా ఎలాంటి ఆహార పదార్థాలు తినాలి అనే విషయం గురించి చెప్పటం జరిగింది.. పీరియడ్స్ టైం లో ఉపయోగించే శానిటరీ నాప్కిన్స్ గురించి బాలికలకు తెలియజేయటం జరిగింది..ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఐసీడిఎస్ బి గోపమ్మ, అంగన్వాడీ టీచర్లు, షేక్ షహనాజ్ బేగం, శోభ, గ్రామ దీపిక కొట్టె సుభాషిణి, సైన్స్ టీచర్ కవిత తదితరులు ఉన్నారు.

## హైడ్రా ద్వారా అక్రమ కట్టడాలను కూల్చి వెయ్యాలి

### సీపీఐ డివిజన్ కార్యదర్శి కె.నర్సిములు డిమాండ్



**జహీరాబాద్ నీలగిరి వార్త 20:**
జహీరాబాద్ పట్టణంలో ని అక్రమ కట్టడాలను హైడ్రా ద్వారా కూల్చి వెయ్యలని ప్రభత్వ స్థలాలు ఆక్రమించి, పెద్ద పెద్ద నాళాల పై ఇండ్లు నిర్మించిన వారిపై మునిసిపల్ అధికారులు చట్టరీత్య చర్యలు తీసుకుని వారిపై 420 కేసులు పెట్టి వారు అక్కరమించిన ప్రభత్వ భూములను ప్రభుత్వ స్థలాలను ప్రభుత్వ పరం చేసుకోవాలని సీపీఐ పార్టీ డివిజన్ కార్యదర్శి కె.నర్సిములు డిమాండ్ చేశారు. బడా నాయకులు జహీరాబాద్ పట్టణంలో మేమె కదా బడా నాయకులం జహీరాబాద్ ను మేమె పరిపాలిస్తాం అన్న కోణంలో బడా నాయకులు ఉన్నారని ఆయన అన్నారు. అందుకే వారు ఆక్రమించిన ఆస్తులు ఎక్కడ పోతాయోనాని ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వంలోకి మారుతూ వారి అక్రమ సంపాదనలను కాపాడుకొంటున్నారని ఆయన అన్నారు. అసైన్డ్ భూములో నుండి వెంచర్లకు దారులు, రోడ్లు వేస్కుంటున్నారని మున్సిపల్ నాలాల మీద ఇండ్లు నిర్మించుకుని నాలాలను మూసివేసి కట్టడాలను నిర్మిస్తున్నారు. ప్రజల కు చెందే ప్రభుత్వ అబాది భూములో నిర్మాణాలు నిర్మించి ఏలుతున్న అదే విదంగా భవాని మందిర్ రోడ్డును మునిసిపల్ అధికారులు ఎన్నో సార్లు అక్రమ కట్టడాలను కులుస్తామని సర్వేలు చేపట్టి వట్టిని గాలికి వదిలేశారు. ఇప్పటి కైనా మునిసిపల్ అధికారులు కండ్లు తెరచి చూడాలని కండ్లు తెరిస్తే అక్రమాలు కనబడుతాయని వాటిని హైడ్రా ద్వారా అక్రమ కట్టడాలను కూల్చాలని మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజు, ఈర్పన్ పాల్గొన్నారు.

## విశ్వశాంతి కోసమే "మృత్యుంజయ యజ్ఞం

- యాగానికి పోటెత్తిన భక్తులు
- వేదమంత్రాలతో ప్రతిధ్వనించిన ఆశ్రమం
- యాగానికి శ్రీశైలం ప్రధాన అర్చకులు





**జహీరాబాద్ నీలగిరి వార్త 20:**
విశ్వశాంతి సనాతన ధర్మ రక్షణ కోసం మృత్యుంజయ మంత్ర సహస్ర యజ్ఞం నిర్వహిస్తున్నట్లు బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహరాజ్, మహంత్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్, విశ్వ మానవ ఆధ్యాత్మిక పరిషత్ సభ్యులు రాచయ్య స్వామి, నీలా వెంకటేశం పేర్కొన్నారు. బర్దిపూర్ గ్రామం లోని దత్తగిరి ఆశ్రమంలో విశ్వశాంతి, లోక కళ్యాణార్థం మృత్యుంజయ వైభవంగా మహా యజ్ఞం నిర్వహించారు. యజ్ఞానికి కర్ణాటక, మహారాష్ట్ర తో పాటు జహీరాబాద్, నారాయణఖేడ్, సంగారెడ్డి, బీదర్ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఉదయం 10 గంటలకు గణపతి పూజతో ప్రారంభమైన యజ్ఞం మధ్యాహ్నం వివిధ పూజా కార్యక్రమాలు మృత్యుంజయ మహామంత్రం యజ్ఞం పూర్ణాహుతి, మహా మంగళహారతి తో యజ్ఞం వైభవంగా ముగిసింది. వేదమంత్రాలతో దత్తగిరి మహరాజ్ ఆశ్రమం పరిసరాలు ప్రతిధ్వనించాయి. ప్రతి నెల పౌర్ణమి మరుసటి రోజు యజ్ఞం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. యజ్ఞ ప్రభావం సుమారు 100 కిలోమీటర్ల మేరకు ఉంటుందని కలుషితమైన వాతావరణాన్ని సైతం యజ్ఞ ప్రభావంతో పరిశుభ్రపరుస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. యజ్ఞాన్ని శ్రీశైలం ప్రధాన అర్చకులు వీరయ్య స్వామి, నాగరాజ్ శాస్త్రి, ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సీనియర్ నాయకులు ఉజ్వల్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశం ఇతర పార్టీ నాయకుల హాజరయ్యారు. యజ్ఞ యజమానులు హాజరయ్యారు.

## కార్మికులను కొట్టి కార్పొరేట్లకు పెట్టే ప్రయత్నంలో కేంద్ర ప్రభుత్వం

- కార్మిక చట్టాలు రద్దు చేసి లేబర్ కోడ్స్ తేవడం దుర్మార్గం
- దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేయడమే సీతారాం ఏచూరీ గారికి నిజమైన నివాళి
- సీఐటీయూ అధ్వర్యంలో జరిగిన సెమినార్, సంస్మరణ సభలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్







**జహీరాబాద్ నీలగిరి వార్త 20:**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పొట్ట గొట్టి కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు కార్మిక చట్టాలను రద్దుచేసి కనీస వేతనాలు ఇవ్వకుండా, పెంచకుండా, కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడాన్ని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్ తీవ్రంగా వ్యతిరేకించారు. జహీరాబాద్ మహీంద్రా టెక్నీషియన్ కాలని లోని కలాకృతి లో జరిగిన కార్మిక చట్టాల రద్దు సెమినార్, సీతారాం ఏచూరీ సంస్మరణ సభలో ముఖ్య అతిథిగా హాజరైన జె.మల్లికార్జున్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న చట్టాలను పూర్తిగా రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం ద్వారా కేవలం పెట్టుబడుదారులకు మాత్రమే ఉపయోగపడతాయని కార్మిక హక్కులు పూర్తిగా హరించబడతాయని వీటిని తక్షణమే రద్దు చేసేసి కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. 26 కేంద్ర కార్మిక చట్టాలను రద్దు చేయడం ద్వారా కార్మికులు పూర్తి స్థాయిలో బానిస లెక్క పని చేయాల్సి ఉంటుందని, చట్టాల కంటే పూర్వం ఉన్న పరిస్థితులు వస్తాయని అన్నారు.
సీతారాం ఏచూరి ఉన్నత చదువులు చదివి పేదలు, కార్మికుల కోసం దేశ వ్యాప్తంగా ఉద్యమాలు నడిపారని, సీతారాం ఏచూరి కి నివాళి అర్పించడం అంటే దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించి, దోపిడీ రహిత సమాజ స్థాపనకు కృషి చేయడమే నిజమైన నివాళి అన్నారు. తన జీవితాంతం కార్మికులు ప్రజలకోసమే పరితపించారని అన్నారు. సమావేశం ప్రారంభం ముందు సీతారాం ఏచూరి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో సీఐటీయూ జహీరాబాద్ క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్, మహీంద్రా అండ్ మహీంద్రా యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.రాజిరెడ్డి, వివిధ పరిశ్రమల ప్రధాన కార్యదర్శులు సందీప్ రెడ్డి, గణేష్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ గ్రామ సర్పంచ్ నరేష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు



**జహీరాబాద్ నీలగిరి వార్త 20:**
ఝురాసంగం మండలం మేధపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ సర్పంచ్ నరేష్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం పట్టణంలోని స్థానిక ఆదర్శ నగర్ లో జన్మదిన వేడుకలు నిర్వహించ్చారు. తధాంతరం రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి మాజీ సర్పంచ్ కి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నరేష్ కుమార్ రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి, పార్లమెంట్ సీనియర్ నాయకులు ఉజ్వల్ రెడ్డి కి, తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, యువజన నాయకులకు యన్ యస్ యు ఐ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలయజేశారు.

## ఖానాపురం సెక్రటరీలకు వీడ్కోలు - స్వాగత కార్యక్రమం









**ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 20**
ముదిగొండ మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో బదిలీపై వెళ్తున్న గ్రామ పంచాయితీ కార్యదర్శి ఎం భాగ్యలక్ష్మి కి గ్రామ మాజీ సర్పంచ్ మాలోజి గోవింద్ ఉష, నాయకులు పసుపులేటి వెంకట్ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించి వారికి శాలువాతో సత్కరించి పూల బొకేతో వీడ్కోలు పలికారు. అదే గ్రామానికి నూతనంగా విచ్చేసిన గ్రామ పంచాయతీ సెక్రటరీ నాగ శ్రీ ని సైతం శాలువాతో సత్కరించి పూల బొకేతో స్వాగతం పలికారు..ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు,ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## అన్నా క్యాంటీన్ ఆధ్వర్యంలో 200 మంది వికలాంగులకు అన్నదానం



**తిరుమలాయపాలెం/ సెప్టెంబర్ 20/ నీలగిరివార్త:**
తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనంలో వికలాంగుల మీటింగ్ కు ఐకేపీ అధికారుల పిలుపు మేరకు శుక్రవారం అన్న క్యాంటీన్ ఆధ్వర్యంలో 200మంది వికలాంగులకు తెలుగుదేశం పార్టీ ఖమ్మం గ్రామీణం అధ్యక్షుడు సాన బోయిన శ్రీనివాస్ గౌడ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.శ్రీనివాస్ మాట్లాడుతూ విపత్తుతో సర్వం కోల్పోయిన ప్రజలకు గత 15 రోజులుగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇతర వ్యక్తుల ఆకలి తీర్చడంలో ఉన్న ఆనందం వెలకట్టలేనిదని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల సంయుక్త కార్యదర్శి పోలేపొంగు వెంకటేశ్వర్లు, మండల నాయకులు గుగ్గిళ్ల అశోక్,ఎమ్మార్పీఎస్ మండల కో-కన్వీనర్ పోలేపొంగు రాంగోపాల్ తదితరులుపాల్గొన్నారు.

## నర్సాపూర్ డిపో ద్వారా సోలక్ పల్లి శివానగర్ మీదుగా పటన్ చేరువు వరకు నడపాలి

- నర్సాపూర్ బస్టాండ్ ముందు ధర్నా నిర్వహించిన భారతీయ జనతా పార్టీ నాయకులు
- ఎర్ర గొల్ల మురళి రాష్ట్ర నాయకులు బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్రం
- కొత్త కాపు జగన్ రెడ్డి మండల అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ జిన్నారం మండల నాయకులు





నీలగిరి సంపాదకులు జిన్నారం

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో కొత్త కాపు జగన్ రెడ్డి జిన్నారం మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ నర్సాపూర్ బస్టాండ్ ముందు ధర్నా చేపట్టామన్నారు,నర్సాపూర్ నుంచి వయా నాగారం సొలక్ పల్లి శివానగర్ మీదుగా పటన్ చెర్వు వెళ్లే బస్సులు గత నెల 14వ తారీకు నుండి పూర్తిగా బస్సులు నిలిపివేసిన డిపో మేనేజర్ ఎన్నిసార్లు విన్నవించుకున్న మెమొరండం ఇచ్చిన పట్టించుకోని డిపో మేనేజర్ ఈరోజు డిపో మేనేజర్ కి తెలంగాణ గవర్నమెంట్ కి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించిన వివిధ గ్రామాల ప్రజలు ప్రయాణకులు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ మురళి యాదవ్ విచ్చేసి సంఘీభావం తెలిపి తక్షణమే బస్సులు నడపాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు ఉంటాయని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిన్నారం మండల బిజెపి అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి మెదక్ జిల్లా ఓబీసీ మోర్చా రమేష్ గౌడ్ మాజీ ఎంపిటిసి రాజు ఎల్లమ్మ గూడెం మాజీ సర్పంచ్ సత్యనారాయణ నాగారం యాదగిరి యాదవ్ జిన్నారం మండల నాయకులు నూతుల కంతి నారాయణ నీరుడి నర్సింలు నీరుడి బిక్షపతి కుమ్మరి సాయి ఎం డిసాజిత్ యాదగిరి కుమార్ జీ నర్సింలు నరసింహా గౌడ్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ఆర్య వైశ్యులకు అండగా సిఎంఆర్ఎఫ్

**- టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త**



నీలగిరి వార్త:

నిరుపేదలకు వరం సిఎంఆర్ఎఫ్ అని టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.నాగోల్ లోని ఉప్పల శ్రీనివాస్ గుప్త గారి కార్యాలయంలో శ్రీనివాస కాలనీ మేడిపల్లి కి చెందిన .అనసూయ కి సీఎంఎఫ్ నుండి మంజూరు ఐన 21,000/- రూపాయల చెక్కును వారి కుమారుడు శ్రీనివాస్ కి అందజేశారు.ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ ద్వారా అనేక మందికి లబ్ధి చేకూరుతుందని అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా ఆర్య వైశ్యులకు అండగా నిలుస్తుంది అని ఆయన అన్నారు.

## కౌన్సిలర్ తండ్రి వర్ధంతికి హాజరైన చల్మెడ బిఆర్ఎస్ నాయకులు





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణానికి చెందిన 27 వ వార్డు కౌన్సిలర్ గోలి మహేష్ తండ్రి శంకరయ్య మొదటి వర్ధంతి శుక్రవారం జరుగగా ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరయ్యారు వారి వెంట పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్ నాయకులు వాసాల శ్రీనివాస్ ఉమర్ రఫీక్ పాల్గొన్నారు.వేములవాడ మున్సిపల్ కౌన్సిలర్ గోలి మహేష్ తండ్రి గోలి శంకరయ్య సంవత్సరీకం సందర్భంగా వారి చిత్ర పటానికి పూలు వేసి, నివాళులర్పించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు కౌన్సిలర్లు నరాల శేఖర్ మారం కుమార్ నీలం శేఖర్ రామతీర్థపు హరీష్ వాసాల శ్రీనివాస్ మహేందర్ యాదవ్ మైలారపు రాము మహేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు లైట్ల వితరణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

వారికీ ఊరంటే ప్రేమ, పెద్దలంటే అభిమానం ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తంలా అందరికి సహాయం చేస్తున్నది వారే అమ్మ ఫౌండేషన్ సభ్యులు బిక్కనూర్ మండలంలోని కాచాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో రాత్రిపూట చీకటిగా ఉండడం తో సమస్యను ప్రధానోపాధ్యాయులు రామచంద్రరావు అమ్మ ఫౌండేషన్ సభ్యులకు తెలియజేయగానే వెంటనే స్పందించిలైట్లు అందజేశారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ సభ్యులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, అమ్మ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



నీలగిరి వార్త:

సీఎం రేవంత్ రెడ్డి కి అత్యంత సన్నిహితులు శ్రీ కర్నాటి రాజా ఆధ్వర్యంలో సీఎం స్వగృహంలో వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి 10 లక్షల చెక్కు ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అందజేసిన శ్రీ ఇందు గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ (ఇబ్రహీంపట్నం) ఛైర్మన్ వెంకట్ రావు,వి బి జి ఫౌండర్ మడిపడిగా రాజు పి స్ కె అధినేత పుల్లూరు శ్రీకాంత్ మరియు ఇతర సభ్యులు ఈ సందర్భంగా త్వరలో ఆవిష్కరించబోయే ఆల్ఫా సర్కిల్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయాలని సీఎంను కోరడం జరిగినది వారు సానుకూలంగా స్పందించినందుకు వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

## 46వ వార్డులో నీటి సమస్యను పరిష్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్

**బోరు మోటార్ ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ**





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

46వ వార్డులో నూతన బోరు మోటార్ ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 46వ వార్డు కౌన్సిలర్ కోయల్కర్ కన్నయ్య మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన బోర్ వేసి మోటార్ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా 46వ వార్డు ప్రజలు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా నీళ్లతో చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందని, ట్యాంకర్లతో నీళ్లు తెప్పించుకుందామన్నా కూడా ట్యాంకర్లు రాలేని పరిస్థితి ఉందని ఈ విషయన్ని స్థానిక వార్డు కౌన్సిలర్ కన్నయ్య మున్సిపల్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకువెళ్లి బోర్ వేయించి మోటర్ పెట్టి ప్రారంభించినందుకు వార్డు కౌన్సిలర్ కన్నయ్య కు మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ల సబ్సిడీ సర్టిఫికెట్లు అకౌంట్లో డబ్బులు పడ్డ వారికి ఇవ్వడం జరిగింది మిగతావి ఆన్లైన్ అయిన వారివి మరొక్కసారి లిస్టు వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత కౌన్సిలర్స్, పంపరీ శ్రీనివాస్, చింతల శ్రీనివాస్,రవి, హుస్సేన్, వాటర్ మెన్ రాజు, అజీమ్, శశికళ, మీనా, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లాలో కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడండి

**గ్రామాలలో చిన్నపిల్లలపై మేకలపై గేదెలపై దాడి చేస్తున్న పట్టించుకోని ప్రభుత్వం అవసరమా? బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్**





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

దారూర్ మండల పరిధిలోని కిరెల్లి గ్రామంలో పర్యటించిన బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ వికారాబాద్ నియోజకవర్గంలో కెరెల్లి గ్రామంలో లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కుక్క కాటుకు గురైన బర్రె దూడలు మేకల వల్ల నష్టపోయిన రైతులు మొగులయ్య బందప్ప ని పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ ఈ జిల్లా లోపల కుక్కల బెడద వల్ల చాలా మంది ఇబ్బందికి గురవుతున్నారని చెప్పడం జరిగింది. అయినా కానీ ప్రభుత్వంలో ఉన్న పెద్దలు అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరం అని చెప్పడం జరిగింది. గ్రామాల లోపల పశు సంరక్షక ఆసుపత్రి లోపల మందులు లేకపోవడం దురదృష్టకరమని చెప్తూ ప్రభుత్వాన్ని అధికారులను వెంటనే పశు సంరక్షక ఆసుపత్రి లోపల వైద్యులు మరియు మందులు అందుబాటులో ఉండాలనిపి కోరుతూ డిమాండ్ చేయడం జరిగింది.అదేవిధంగా దున్నపోతును ఇంటి ముందు పెట్టుకోవడానికి ఎంత బరువుగా ఇబ్బందికరంగా చూస్తారో పాలించడం చేతగాని ప్రభుత్వాన్ని కూడా ప్రజలు అంతే బరువుగా చూస్తారని చెబుతూ మాటకి ముందు పేగులను తీసి మెడల వేసుకుంటా అనే ముఖ్యమంత్రి కుక్కల బెడద నుంచి ప్రజలను రక్షించకపోతే ప్రజలు కూడా ముఖ్యమంత్రి పేగులు తీసి మెడలో వేసుకునే పరిస్థితి కూడా వస్తుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధరూర్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సంతోష్ నరసింహులు సత్యనారాయణ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా జరుపుకున్న పీఎం విశ్వకర్మ వార్షికోత్సవాలు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న పీఎం విశ్వకర్మ వార్షికోత్సవాలు సెప్టెంబర్ 17వ తేదీ నుండి మొదలుకొని సెప్టెంబర్ 24 వ తారీకు వరకు జరుపుకుంటున్న వార్షికోత్సవాలలో భాగంగా శుక్రవారం రోజు కామారెడ్డి జిల్లా హెడ్ సి టెక్నాలజీ పి. మధు కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల విజ్ఞాన్ భారతి పీఎం విశ్వకర్మ సెంటర్ ఇంచార్జ్ రాకేష్ రెడ్డి ల ఆధ్వర్యంలో పీఎం విశ్వకర్మ వార్షికోత్సవాలను ఎంతో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీఎం విశ్వకర్మ ట్రైనింగ్ సర్టిఫికెట్ డిస్ట్రిబ్యూషన్ చేయడం, ప్రొజెక్టర్ మరియు బిగ్ టీవీలు అమర్చి పీఎం విశ్వకర్మ ప్రధానమంత్రి మోదీ లైవ్ ప్రోగ్రామ్స్ కండ్లకు కట్టినట్లుగా ట్రైనింగ్ పొందిన సుమారు 600 మంది మహిళలతో సహా రావడం జరిగింది వీరందరికీ మధ్యాహ్నం భోజన వసతిని కూడా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ఆఫీస్ నుండి మరియు పీఎం విశ్వకర్మ స్కీమ్ లోన్ల విషయంపై అన్ని బ్యాంకులకు సంబంధించిన బ్యాంకు అధికారులు కూడా రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీఎం విశ్వకర్మ జిల్లా సెంటర్ సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగింది.

## రోడ్డు పనులను పరిశీలించిన మున్సిపల్ కౌన్సెల్





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణ అభివృద్ధిలో భాగంగా నూతనంగా నిర్మించిన ఎంపీడీవో ఆఫీస్ పక్కన పార్కు చుట్టూ వాకింగ్ చేసుకోవడానికి మరియు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు వీలుగా ఉండే విధంగా చేసిన రోడ్డు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు కమిషనర్ వైస్ చైర్మన్ కౌన్సిల్ మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలు ఎక్కువగా ఉన్న ఎంపీడీవో ఆఫీస్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన పార్కు చుట్టూ వాకింగ్ ట్రాక్ కోసం పట్టణంలోని వాకర్స్ చేసిన అభ్యర్థన మేరకు మరియు వర్షాల కారణంగా రోడ్లు గుంతలు ఏర్పడడంతో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఇబ్బంది అవుతుందని గౌరవ కౌన్సిలర్ దృష్టికి తేవడంతో దాదాపు 50 వేల రూపాయల నిధులతో మొరం పోసి వాకింగ్ చేసుకోవడానికి వీలుగా ఉండే విధంగా మరియు ప్రభుత్వ కార్యాలయం వచ్చే ప్రజలకు ఇబ్బంది లేకుండా రోడ్డు ను మొరంతో చదును చేయడం జరిగిందని అలాగే రోడ్డు పైకి వచ్చిన చెట్లను పిచ్చి మొక్కలను చెత్తా చెదారాన్ని తొలగించి చీకటి గా ఉన్న ప్రాంతాలలో వీధిదీపాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా పట్టణంలోని వాకర్స్ కు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మా మున్సిపల్ తరఫున ఏర్పాట్లు చేయడం జరిగిందని వారన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ సంపత్ రెడ్డి వైస్ చైర్మన్ బింగి మహేష్ స్థానిక కౌన్సిలర్ అన్నారం ఉమా శ్రీనివాస్ ఏఈ నరసింహస్వామి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: నార్కోటిక్ డీఎస్పి



నీలగిరి వార్త

సెప్టెంబర్ 20 ఎల్లారెడ్డిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గంజాయి,మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సదస్సు కు ముఖ్య అతిథిగా తెలంగాణ మాదక ద్రవ్యల నిరోధక విభాగం (%+చీూదీ% నిజామాబాద్) డి ఎస్ పి. ఎం . సోమనాథం ముఖ్యఅతిథిగా హాజరై అయ్యారు మరియు ఎల్లారెడ్డి డి ఎస్ పి ఏ. శ్రీనివాసులు, ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.ఆంటీ నార్కోటిక్స్ ఎస్ ఐ టి.నర్సింలు, ఎల్లారెడ్డి ఎస్ ఐ మహేష్ మరియు షీ టీం కానిస్టేబుళ్ళు శ్రీనివాస్, సుప్రజాలు వీడియో ప్రదర్శన ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నార్కోటిక్ డిఎస్పి సోమనాథం మాట్లాడుతూ యువత డ్రగ్స్కు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం అనంతరం ఆంటీ నార్కెటిక్ డి.ఎస్.పి సోమనా దంకు ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులకు ఎస్సై మహేష్ కు నార్కె టిక్ ఎస్సై నర్సింలకు కళాశాల ప్రిన్సిపల్ శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ వి. శంకరయ్య సభాదీక్షత వహించగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు బి కృష్ణ ప్రసాద్ ఎస్ గోదావరి లు సమ న్వయం చేశారు. టీఎస్ కేసి సమన్వయకర్త జె.శివకుమార్, అధ్యాపకులు సిద్ధురాజ్, నాగానిక, గంగారెడ్డి, శశిధర్, సంతోష్, రాణి, రాజు, సురేష్ రెడ్డి, మహమూద్, స్వప్న, దశరథ్, మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## వన భోజనాల కార్యక్రమంలో పాల్గొన్న గోపా సభ్యులు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడకు చెందిన గౌడ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ (గోపా) వారి ఆధ్వర్యంలో సభ్యులందరూ అడెల్లి పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు అనంతరం వారందరు వన భోజనాల కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా గోపా అధ్యక్షులు దూలం సంపత్ గౌడ్ మాట్లాడుతూ గోపా ను మరింత ముందుకు తీసుకెళ్లి అభివృద్ధి చేయడానికి పోచమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని అలాగే గోపా సభ్యుల పైన ప్రజలందరి పైన పోచమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపా పట్టణ అధ్యక్షులు దూలం సంపత్ గౌడ్ జిల్లా కార్యదర్శి పులి రాజు గౌడ్ పులి రాంగోపాల్ గౌడ్ జవాజి అంజయ్య గౌడ్ రేణుక మాత గౌడ సంఘం అధ్యక్షులు పొన్నం రవి చంద్ర గౌడ్ కార్యదర్శి వెంగళ శ్రీకాంత్ గౌడ్ పొన్నం శ్రీధర్ గౌడ్ మల్లేశం బత్తిని ఎల్లా గౌడ్ ఎగోళ్ళపు శ్రీనివాస్ గౌడ్ మరియు గోపా సభ్యులు పాల్గొన్నారు.

## ఆలోచింపజేసే చిన్నారుల కళా ప్రదర్శన



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ నృత్య కళానికే సేవా సంస్థ ప్రధాన కార్యాలయం నందు జరిగిన సమావేశంలో కళా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ సేవా రత్న అవార్డు గ్రహీత కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ కోహెడ మండలం లోని ప్రాథమిక పాఠశాల పెరుకుల గడ్డ విద్యార్థిని విద్యార్థులు స్వాతంత్ర దినోత్సవమును భరతమాతకు అభయం ఇద్దాం అనే శీర్షికతో నాటికి కరణ చేశారని గుర్తు చేస్తూ అందరిని ఆలోచన చేసే విధంగా ఒక నిమిషం వీడియోలో మంచి సందేశం అందించారని కళాకారులు అభినందనలు తెలియజేస్తూ బృందానికి కళాభివందనాలు తెలుపుతూ పాఠశాలలో చదువుతో పాటు దేశభక్తి విలువలను పెంపొందించడానికి అందు తమ వంతు విధి నిర్వహణలో అంకిత భావంతో ముందుకు వెళ్లాలని ఆలోచనతో పిల్లలలో నాటికి కరణ జరిగిందని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయలు దామరా శెట్టి రవి వర్మకి 2023 సంవత్సరంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారని తెలియజేస్తూ వారికి మా కళాకారుల పక్షాన అభినందనలు తెలియజేస్తూన్నామని తెలిపారు.

## కామారెడ్డి పేద ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ



నీలగిరి వార్త

కామారెడ్డి పట్టణానికి చేందిన పి. రవి కుమార్ గారు అనారోగ్యంతో బాధపడుతూ అపరేషన్ చేయవలసిందని కామారెడ్డి కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాసు శ్రీనివాసరావు చెప్పగానే. వాళ్ల కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున వెంటనే రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీకి విషయం చెప్పడంతో షబ్బీర్ అలీ వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి రవికి ప్రభుత్వం తరపు నుండి చికిత్స నిమిత్తం 2,00,000/-రూపాయల ఎల్.ఓ.సి ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి రవి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్తాకు ఆహ్వాన పత్రిక



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్తకు కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కంచల కిషన్ గుప్తా, జనరల్ సెక్రటరీ ముత్య సుదర్శన్ గుప్తా, అడ్మినిస్ట్రేటివ్ కార్యదర్శి ఏంసాని సుధాకర్ గుప్తా ఈనెల 23న జరిగే అధ్యక్ష కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించడం జరిగింది.

## ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు కార్యక్రమం ఒక యజ్ఞంలా చేయాలి

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

కొండాపూర్ డివిజన్ , అంజయ్య నగర్, సిద్దిక్ నగర్ బూత్ స్థాయిలో ప్రతి ఇంటికి వెళుతూ నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యత నమోదు కార్యక్రమాన్ని ఒక మహా యజ్ఞంగా నియోజకవర్గంలో చేపట్టాలని,ప్రతి డివిజన్లలో బూత్ స్థాయి నుండి నమోదు చేపడుతూ రెండు లక్షల మందిని సభ్యులను నమోదు చేయించాలని సూచించారు. ఈ నమోదు కార్యక్రమము ద్వారా మనకు ప్రజలతో సత్సంబంధాలు పెరుగుతాయని సూచిస్తూ నమోదు కార్యక్రమంలో టోల్ ఫ్రీ నెంబర్ 8800002024 కు మిస్డ్ కాల్ ఇప్పించి తద్వారా వచ్చిన లింక్ లో వారి వివరాలను పూర్తి చేయించాలని గుర్తు చేశారు, ప్రతి బూత్ నుండి 300 మందికి పైగా సభ్యులను నమోదు చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు కార్యక్రమ ఇంఛార్జి మహిపాల్ రెడ్డి, మాదాపూర్ కంటేస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు సాగర్, అరవింద్, రవి నాయక్,ప్రసాద్ రెడ్డి, సరోజ, ఆత్మరాం, భాస్కర్ రెడ్డి, భన్సిలాల్, ప్రసాద్, అజయ్, చందు,మల్లేష్, మనీష్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఉద్యమ నేత.. యువ కెరటం శేరిలింగంపల్లి గడ్డ రవీందర్ యాదవ్ అడ్డ







శేరిలింగంపల్లి నీలగిరి వార్త

అన్నా అంటే నేన్నాను అని స్పందించే హృదయం రవీందర్ యాదవ్ ది. సామాన్య ప్రజల బాగోగుల కోసం ఆహర్నిశలు తపించే పసి మనస్సు ఆయనది. పేదల జీవితాలను మార్చాలన్న తపనతో చిన్న తనం నుంచే రాజకీయాల వైపు అడుగులు వేశారు. తెలంగాణ ఉద్యమంలో ముందుండి కొట్లాడారు. విద్యార్థి దశ నుంచే కేసీఆర్ వేసిన బాటలో పయనిస్తూ వచ్చారు. నాటి టీఆర్ఎస్ లోని విద్యార్థి విభగమైన టీ ఆర్ ఎస్వీలో చురుకుగా పాల్గొని తనదైన పాత్రను పోషించారు. తెలంగాణ ఏర్పాటు కోసం ప్రతి పిలుపులో భాగమయ్యారు. శేరిలింగంపల్లిలోనే కాకుండా కేసీఆర్ ఏ పిలుపును ఇస్తే అందులో పాల్గొని విజయవంతం అయ్యేలా చూశారు. తెలంగాణ గొంతుకను విద్యార్థి దశ నుంచే వినిపించే ప్రయత్నం చేశారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత కూడా అభివృద్ధి కొరకు ప్రయత్నించారు. ఏ నాడు సొంత అవసరాల కోసం పాకులాడలేదు. గతంలో ఇతర పార్టీల నుంచి వచ్చిన వారు ఎంత మంది ఎన్ని ఇబ్బందులు పెట్టినా తట్టుకొని నిలబడ్డాను తప్పితే.. కష్టాలు వచ్చాయనో, మరేదో ఆశించి పార్టీలు మారిన చరిత్ర అసలే లేదని అంటారు రవీందర్ యాదవ్.

**కేటీఆర్, హరీష్ రావులకు ఆత్మీయుడు**

తెలంగాణలో అతిపెద్ద నియోజవర్గాల్లో శేరిలింగంపల్లి ఒక్కటి. అక్కడ భారాసను గెలిపించేందుకు ప్రతి ఎన్నికల్లో పార్టీ కోసం పని చేశానని రవీందర్ యాదవ్ అన్నారు. యువ నేత కేటీఆర్, ట్రబుల్ షూటర్ హరీష్ రావు, భారత జాగృతి అధ్యక్షురాలు కవితకు అత్యంత ఆత్మీయుడుగా తనదైన శైలిలో రానిస్తున్న రవీందర్ యాదవ్.. అనతి కాలంలోనే రాజకీయాల్లో యువ కెరటంలా దూసుకు వస్తున్నారు. ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్ట్ చేసి కేంద్రం ఇబ్బందులు పడుతుంటే పలు సార్లు ఢిల్లీ వెళ్లి తన మద్దతును తెలిపారు. కేటీఆర్ తో పాటు తాను సైతం అంటూ పరితపించారు. సుప్రీం కోర్టులో నాటి పరిస్థితులను తలుచుకొని, ఎన్ని ఇబ్బందులు పెట్టినా చివరకు న్యాయం గెలిచిందని హర్షం వ్యక్తం చేశారు.

**అందరి చూపు రవీందర్ యాదవ్ వైపే**

శేరిలింగంపల్లిలో గతంలో ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి పార్టీ టికెట్ ఇస్తే గెలిపించగా అధికారం ఉన్నన్ని రోజులు ఉండి, ప్రభుత్వం మారగానే పార్టీని వదిలేసి వెళ్లిపోయారని రవీందర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను కాపాడుకునేందుకు తనదైన శైలిలో ముందుకు వెళ్తున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరుకు గులాబీ అధినేత కేసీఆర్ పిలుపుతో రాస్తారోకోలు, ధర్నాలు, ఆందోళనలు నిర్వహించి అందరి మన్ననలు పొందారు. శేరిలింగంపల్లి ప్రజలకు నేనున్నాను అనే భరోసాను ఇవ్వడంలో సక్సెస్ అయ్యారు. ప్రజల సమస్యలపై ప్రజా పోరాటాలు సాగించేందుకు భారాస సిద్ధమంటున్నారు.

**శేరిలింగంపల్లి గడ్డ.. భారాస అడ్డ**

అనతి కాలంలోనే మంచి వ్యక్తిగా, మచ్చలేని మనిషిగా తనదైన ముద్ర వేసుకున్న రవీందర్ యాదవ్.. పార్టీ అవకాశం ఇస్తే ముందుండి కొట్లాడుతానని వెల్లడించారు. భారాసను శేరిలింగంపల్లిలో పటిష్టపరిచేందుకు కేసీఆర్ సూచించిన బాటలో నడుస్తానంటూ ఆనందంగా వెల్లడిస్తున్నారు. టీఆర్ఎస్వీ నుంచి విద్యార్థి నేతగా ఎదిగిన రవీందర్ యాదవ్ కు పార్టీలో కానీ, ప్రజల్లో కానీ మంచి గుర్తింపు ఉంది.

**ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతోనే రాజకీయాల్లోకి వచ్చా - రవీందర్ యాదవ్**

పేదలకు సేవ చేయాలనే దృక్పదంతో రాజకీయాల్లోకి వచ్చా. చిన్నప్పటి నుంచే రాజకీయాలంటే ఆసక్తి ఉండేది. మొదటి నుంచి కేసీఆర్ తో ఉన్నాం. చివరి వరకు ఉంటాం. అధికారం ఉన్నా, లేకున్నా నేను భారాసతోనే ఉంటాను. కష్టాలు వచ్చాయనో, ఇబ్బందులు ఉన్నాయనో, ప్రలోభాలకు లొంగే మనస్తత్వాలు ఉద్యమకారులవి కావు. అవసరాల కోసం దారులు తొక్కే వారివి తప్పితే.. నా లాంటి వ్యక్తులు ఎప్పుడు నమ్మిన సిద్ధాంతం, నమ్మిన వ్యక్తి కోసం నిలబడి కొట్లాడగలుగుతాం. శేరిలింగంపల్లి ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో ముందుకు వెళ్తున్నాం. మా అధినేత కేసీఆర్ చూపిన బాటలో నడుస్తాను. -రవీందర్ యాదవ్

## పలు చెరువుల కబ్జాలపై హైడ్రా ప్రతినిధులకు వివరించిన జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి బాస్కర్ రెడ్డి



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

లేక్ బ్రీజ్, సైబర్ లైఫ్ ల పేరు మీద గంగారం పెద్ద చెరువు, నల్లగండ్ల పెద్ద చెరువుల కబ్జాలపై 'జనం కోసం' ఫిర్యాదుపై చెరువులను సందర్శించిన హైడ్రా అధికారులు. కబ్జాలపై వారికి పూర్తి వివరాలను తెలియజేసిన 'జనం కోసం' అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి, గూడూరి త్రినాథ్.

# బీసీల ధర్నా మండల కలెక్టర్ల కార్యాలయాల ముట్టడి దిగ్బంధం

### పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య బీసీ సంఘాల పిలుపుమేరకు ఈరోజు కలెక్టర్ ఆఫీసులో మరియు మండల ఆఫీసులు రాష్ట్ర ప్రభుత్వ ఆఫీసులను దిగ్బంధము చేసి మెమొరండం సమర్పించడం జరిగింది. ఇందులో భాగంగాశేరి లింగంపల్లిమండల రెవెన్యూ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామ చంద్ర యాదవ్ ఆధ్వర్యంలో బీసీ నాయకులు బీసీ ఫెడరేషన్ శేరిలింగంపల్లి బిసి సంక్షేమ సంఘం మియాపూర్ బీసీ సంఘం కలిసి మెమరాండం ఇవ్వడం జరిగింది. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ 42 శాంతం బీసీలకు రిజర్వేషన్ ఇస్తానని రాహుల్ గాంధీ సోనియా గాంధీ రేవంత్ రెడ్డి చెప్పడమే కాకుండా కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాలు 42% రాబోవు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ ఇవ్వాలని %జా. ఖ%.కుమార్ మరియు బత్తుల సిద్దేశ్వర్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు అమరాన్ని నిరాహారదీక్ష చేయ డమే కాకుండా అన్ని జిల్లాల్లో మండలాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని సర్పంచ్ నుండి మేయర్ వరకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి డిమాండ్ చేయడం జరిగింది. ధర్నా కార్యక్రమంలో ఎంఆర్ ఓ ఆఫీసులో బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని అదేవిధంగా బడ్జెట్లో మేమెంతో మాకు అంత కేటాయించాలని చట్టసభలలో 50% రిజర్వేషన్ కల్పించుటకు గాని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించాలని మరియు విద్యా వైద్యం ఉపాధి రోటీకప్రామఖాన్ సిద్ధాంతం ప్రకారం బీసీలకు ఎస్సీ ఎస్టీ పేదలందరికీ బడ్జెట్లో నిధులు కేటాయించి సామాజిక న్యాయం జరిగే విధంగా ఖర్చు చేయాలని కోరడం జరిగింది రాజకీయ సామాజిక న్యాయం ముఖ్యం ఆత్మగౌరవం బీసీలకు కావాలి అందుకుగాను ఈ అగ్రవర్ణాలు అడుక్కుంటే అధికారం ఇవ్వరు అన్ని పార్టీల ఆధిపత్యం వారి చేతుల్లోనే ఉంది అందుకుగాను మేమెంతో మాకు అంత మన ఓటు మనమే వేసుకుందామని బీసీలందరూ ఐకమత్యంతో ఏకమై రాజ్యాధికారం దిశగా ఉద్యమం పోరాటం చేయడం జరుగుతుంది బేరి రామచందర్ యాదవ్ బీసీ సంఘాలకు బీసీ కులాలకు అభిమానులకు నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పిలుపునిస్తూ అధికారం వచ్చేవరకు మనం విశ్రమించరాదని ఉద్యమమే ఊపిరి పోరాటమే మన లక్ష్యం అధికారమే అంతిమం అని పిలుపునిచ్చారు బేరి రామచంద్ర యాదవ్ బీసీ కులాలన్నీ ఏకం కావాలని మన లక్ష్యం సిద్ధించే వరకు మీతో పాటు నేను ఉంటానని తెలుపుతూ స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ఇచ్చేవరకు ఎన్నికలను జరగనివ్వమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ తమ సందేశంలో కామారెడ్డి డిక్లరేషన్ 42 శాతం బీసీలకు కేటాయించాలని స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ తప్పకుండా ఇవ్వాలని బడ్జెట్ లో 50% బీసీలకు కేటాయించాలని మేము 56% ఉన్నా మాకు 50% నిధులు ఖర్చు చేయడం లేదు ఖర్చు చేయాలని విద్యా ఉద్యోగం మరియు ఉపాధి రంగాల్లో పేదలకు న్యాయం చేయాలని కోరడం జరిగింది. చట్టసభల్లో కూడా మాకు 50% రిజర్వేషన్ కావాలని ఆర్కే సాయన్న పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తో పాటు శేరిలింగంపల్లి బిసి ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి తిరుపతి, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బి కృష్ణ మియాపూర్ అధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ కార్యదర్శి నరసింహ యాదవ్ శేరిలింగంపల్లి మహిళా అధ్యక్షురాలు వెంకటమ్మ, యువజన సంఘం అధ్యక్షులు , కే నరసింహ యాదవ్, నెహ్రూ నగర్,ఈశ్వర్ గౌడ్, హరికృష్ణ చారి, బీసీ సంఘాలఅభిమానులు కార్యకర్తలు నాయకులు పెద్దలందరు పాల్గొని ఎమ్మార్వో ఆఫీస్ కార్యక్రమం జై బిసి బీసీల ఐక్యత వర్ధిల్లాలి 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి వెంటనే స్థానిక ఎన్నికల్లో బీసీలకు న్యాయం చేయాలని స్లోగన్లతో ఎమ్మార్వో ప్రాంగణం మారు మురిగింది. ఎం ఆర్ ఓ కి మెమోరాండం సమర్పించడంతో విజయవంతం చేయడం జరిగింది.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి గ్రామం లో రూ.50 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఈ రోజు కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి .కాలనీలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆదేశించారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ప్రతి కాలనీ,బస్తీలో ప్రజలకు మెరుగైన మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ద్యేయంగా ముందుకు సాగుతున్నామని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్ని అన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు.నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులకు ఆదేశించారు.అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గోపనపల్లి గ్రామం వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు శేఖర్,సురేష్,రంగస్వామి,మురుగ, రాజు,పల్లపు చంద్రమౌళి, ప్రసాద్, శ్రీను,స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వారాహి విహార్ .. శుద్ధ అహర్.. టిఫిన్ సెంటర్‌ను కార్పొరేటర్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల మెయిన్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన వారాహి విహార్ శుద్ధ అహర్. టిఫిన్ సెంటర్ ను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ అద్వితీయ రుచులకు చిరునామాగా "వారాహి విహార్ శుద్ధ అహర్...టిఫిన్ సెంటర్ నిలవాలన్నారు. రుచికరమైన టిఫిన్స్ అందిస్తూ చుట్టుపక్కల వినియోగదారుల మన్ననలను పొంది దినదినాభివృద్ధి చెందాలన్నారు.సొంతంగా వ్యాపారం చేయడం కాకుండా పదిమందికి ఉపాధి కల్పించడం మంచి పరిణామం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడంతో, యువత స్వయం ఉపాధి పొందే మార్గం వైపు రావడం జరుగుతుందన్నారు. తదనంతరం వారాహి విహార్ శుద్ధ అహర్ టిఫిన్ సెంటర్ యాజమాన్యం అరవింద్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వసంత్ కుమార్ యాదవ్,నల్లగండ్ల హుడా రెసిడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు విజేందర్ రెడ్డి, నల్లగండ్ల హుడా కాలనీ అధ్యక్షులు జలేందర్ రెడ్డి నల్లగండ్ల హుడా కాలనీ ఉపాధ్యక్షులు రంజిత్ పూరి, సంయుక్త కార్యదర్శి కృష్ణ మూర్తి, కోశాధికారి దొర బాబు,సీనియర్ నాయకులు శ్రీనివాస్,ప్రవీణ్,సుధీల్,శేఖర్, గిరి,సురేష్, రంగస్వామి, రాజు,పల్లపు చంద్రమౌళి, ప్రసాద్, శ్రీను,శివ, కాలనీ వాసులు,స్థానిక నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సులు జీవిత బీమా చేసుకోండి

### వికారాబాద్ బ్రాంచ్ సీనియర్ మేనేజర్ సత్యనారాయణ



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ జీవిత బీమా చెక్కు అందజేత సీఐ శ్రీనివాస్, సార్ ఎస్సై సంతోష్ సార్ పరిగి ఎస్సై అనిల్ సార్ దోమ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలు జీవిత బీమా చెక్కు అందజేత నందిగామ నర్సింలు నాగిరెడ్డిపల్లి గ్రామం మండల బొమ్రాస్పేట్ 2024 ఫిబ్రవరి నెలలో 22000 ప్రీమియం నందిగామ నర్సింలు చెల్లించినాడు కట్టిన రెండు నెలలలో వడదెబ్బతో ఏప్రిల్ నెలలో మరణించినాడు వారి కుటుంబానికి నామినీయకు నందిగామ నరసమ్మ కు 3,99,762 చెక్కును అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సార్ డిజిఎం నరేందర్ ఆర్ఎం శ్రీనివాస్ పరిగి బ్రాంచ్ సీనియర్ ఏరియా మేనేజర్ సురేష్ వికారాబాద్ బ్రాంచ్ సీనియర్ ఏరియా మేనేజర్ సత్యనారాయణ బిడియం సంజీవ్ డెవలప్మెంట్ ఆఫీసర్ కుమ్మరి వెంకటేష్ సేల్స్ ఆఫీసర్ నరసమ్మ బిడియం రామచందర్ అసిస్టెంట్ బిడియం వినయ్ కుమార్ రెడ్డి బీడీ మమత మరియు సేల్స్ ఆఫీసర్స్ అంజలయ్య నరేందర్ మహిపాల్ రాములు లక్ష్మి జ్యోతిడివో నరేష్ రామకృష్ణారెడ్డి లక్ష్మి రవి డివో నర్సమ్మ శేఖర్ లక్ష్మి డివో అలమయ్య నర్సింలు శ్రీనివాస్ అనురాధ అనసూయ నాగరాణి రాజేష్ పోచయ్య అనంత రెడ్డి సురేష్ బందయ్యా అరుణ తుల్జమ్మ సుధారాణి కుమ్మరపల్లి రాజు ప్రవీణ్ మల్లేష్ బలవంతు కార్తీక్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వికారాబాద్ బ్రాంచ్ ఉద్యోగస్తులు డెవలప్మెంట్ ఆఫీసర్ సేల్స్ ఆఫీసర్స్ మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# మట్టి వినాయకులను పూజిద్దాం. పర్యావరణంను పరిరక్షిద్దాం

### వినాయక చవితి పర్వదినం శుభాకాంక్షలు తెలిపిన పి ఏ సి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్ లో వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకుని వినాయక మండపం వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పి ఏ సి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దరిచేర్చేవాడు వినాయకుడు. అని అందుకే ఆయన్ను విఘ్నేశ్వరుడు అంటారు అని ఎంతోమంది దేవుళ్లు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కాబట్టి ఆదిదేవుడుగా కొలుస్తారు అని ఏనుగు తల, మనిషి శరీరం కలిగి ఉండి ఒకే దంతం కలిగి ఉండటం చేత ఏకదంతుడుగా కీర్తించబడుతున్నాడు అని దేవగణాలకు అధిపతి కాబట్టి గణపతిగా పూజలు అందుకుంటున్నాడు అని సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగ వినాయక చవితిని అందరూ ఘనంగా జరుపుకుంటారు.అని ఎమ్మెల్యే గాంధీ తెలియ జేసారు.పండుగ ను చక్కటి వాతావరణం లోకుటంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా ,సంతోషకరంగా జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగినది .అదేవిదంగా వినాయక చవితి పండుగ ను ఘనంగా నిర్వహించుకోవడానికి అన్ని రకాల వసతులు కలిపించాలని ,పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించడం జరిగినది .



పండుగను చక్కటి వాతావరణం లోకుటంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా ,సంతోషకరంగా జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగినది .అదేవిదంగా వినాయక చవితి పండుగ ను ఘనంగా నిర్వహించుకోవడానికి అన్ని రకాల వసతులు కలిపించాలని ,పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించడం జరిగినది .ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చక్కటి వాతావరణం లో జరుపుకునేందుకు వీలుగా అన్ని రకాల వసతులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించి మన యొక్క పర్యావరణాన్ని కాపాడుకుందాం మరియు చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరుకు మట్టి వినాయకులను మన యొక్క స్వగృహం ప్రాంగణంలో నే నిమర్జనం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము అని , అదేవిధంగా పర్యావరణ హితం మట్టి గణపతులను పూజించాలని ఈ విషయంలో మహిళలు ముందుండాలని, ప్రతి ఒక్కరికి అవగహన కలిపించాలని, మట్టి వినాయకులను పూజించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఎమ్మెల్యే గాంధీ తెలియ చేసారు. అదేవిధంగా భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని సమాజ హితం పర్యవరణ పరిరక్షణలో భా గంగా పర్యావరణ హితం ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజిం చాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయక విగ్రహాల ద్వారా చెరువులు కలుషితం అవుతాయి అని ,పర్యావరణ సమతుల్య త దెబ్బ తింటుంది అని కావున భావితరాలను దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయక విగ్రహాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పూజించి పర్యావ రణంను పరిరక్షించాలని ఎమ్మెల్యేగాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమం లో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్, తిరుపతి , శ్రీనివాస్ చౌదరి, రజినీకాంత్ , అక్షయ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.